స్థాపితము 1925 రజిస్టర్ నెం ఎ. 92

గోలకొండపత్రిక

సంపుటి: 14 సంచిక: 181 :: హైదరాబాద్, మంగళవారము 11 - 7 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

15 మానవ నిర్మిత సముద్రాలు

మాస్కో, జులై 10

సోవియట్ దేశంలో నేడు మానవ నిర్మిత సముద్రాలు (రిజర్వాయర్లు) పదిహేను ఉన్నాయనీ, వాటివిస్తీర్ణం దాదాపు అజోవ్ సముద్ర మంత ఉంటుందనీ "ఓర్నీ ట్రాన్స్‌పోర్టు" అనేపత్రిక నేడు తెలియజేసింది.

ఈపథకం ముఖ్యంగా ఓల్గా, కామా, నేవియర్, డాన్ నదుల పైన నీటి రవాణా సౌకర్యాలను వృద్ధిచేయటానికీ, ప్రధాన నదీ ఓడరేవులను అభివృద్ధి చేయటానికి ఉద్దేశింపబడింది.

రక్షణ మంత్రి వైజ్ఞానిక సలహాదారుగా డాక్టర్ ఎస్. భగవంతం

న్యూఢిల్లీ, జూలై 10; యూనివర్సిటీ గ్రాంట్ల కమిషను అధ్యక్షులుగా నియుక్తులైన డాక్టర్ డి. ఎస్. కొఠారి స్థానే బెంగుళూరులోని భారతీయ వైజ్ఞానికసంస్థ డైరెక్టరు డాక్టర్ ఎస్. భగవంతం రక్షణమంత్రికి గౌరవ శాస్త్రీయ సలహాదారుగా నియమితులైనారు. 1957 మార్చినుంచి భారతీయ వైజ్ఞానిక సంస్థ డైరెక్టరుగా పనిచేస్తున్న డా॥ భగవంతం హైద్రాబాద్ నిజాంకాలేజీలో విద్యాభ్యాసం చేశారు. 1932 నుంచి 1948 వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఫిజిక్సు ప్రొఫెసరుగాను యూనివర్సిటీ కళాశాలల ప్రిన్సిపాలుగాను పనిచేశారు.

యూనివర్సిటీ ట్యూషన్ ఫీజు హెచ్చింపుపై ఆందోళన



ఆంధ్రప్రదేశ్ బాలల చలనచిత్ర కమిటీవారు ఏర్పాటుచేసిన జలదీప్ ఫిలిం ప్రదర్శన కార్యక్రమాన్ని 10 వతేదీన విద్యామంత్రి శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు ప్రారంభోత్సవం చేశారు.

సహకార సంఘాల్లేని గ్రామాల్లో సేవా సహకార సంఘాలు

స్థాపించుటకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

హైద్రాబాదు, జులై 10

అన్ని గ్రామీణ కుటుంబాలు సహకార విధానం క్రిందికి వచ్చేలాగు సహకారోద్యమాన్ని అభివృద్ధి పరచాలని జాతీయాభివృద్ధి సంఘం సహకార విధానంపై ఒక తీర్మానాన్ని చేసిందని నిన్నయిచట విలేఖరులతో మాట్లాడుచు ప్రణాళిక, సమాచార మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి చెప్పారు. ఈ ఉద్దేశ సాధనకు ప్రప్రథమంగా యెద్విధమైన సహకార సంఘాలు లేనట్టి గ్రామాలలో గ్రామ (సర్వీసెస్) సహకార సంఘాలు స్థాపించుటకు చర్యలు తీసికోబడునని ఆయన తెలిపారు.

ప్రస్తుతమున్న సహకార సంఘాలు హీనావస్థలో నున్నవి. అందు పెక్కు సంఘాలు బాకీలుపడినవే; సభ్యత్వం కూడకొంతశాతం జనానికేపరిమితమైయుంది. గ్రామాలలో నున్న ఈ సహకార సంఘాలలో అధికసంఖ్య చాలా మట్టుకు వ్యాపారం లేకుండా వాటి యునికే తెలియకుండా యున్నవని, అట్టి సంఘాలను పునరుద్ధరించి యథాస్థితికి తెచ్చేందుకయి గ్రామీణ పరపతి సంఘాల పునరుద్ధరణోద్యమ పథకమొకటి 1959-60 లోను 1960-61 లోను చేపట్టబడిందని, ఈ పథకం క్రింద సహకారసంఘాలసభ్యత్వాన్ని పెంచుటకు, సభ్యులకు సమయానుకూలముగా తగు పరపతి సౌకర్యము కలిగించుటకు, వ్యవసాయానుకవరమగునట్టియు యితర పరికరాలను సరఫరా చేయుటకు, సభ్యులలో నిల్వయున్న పంటను అమబంధ విక్రయ సహకార సంఘాలద్వారా విక్రయించుటకు, డిపాజిట్లను పెంచుటకు ప్రత్యేక ప్రయత్నాలు చేయబడినవని ప్రతి సంఘానికి సంఘ కార్యదర్శి వేతనం, తదితరీ ఖర్చుల నిమిత్తము 5 సంవత్సరాలపై 900 సబ్సిడీకూడ యివ్వబడిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు.

మీడియం, స్వల్పకాల ఋణ సౌకర్యాలను గూర్చి మాట్లాడుచు యూనివర్సల్ సభ్యత్వాన్ని వుద్దేశించిన జాతీయాభివృద్ధి సంఘ తీర్మానాన్ని అనుసరించి నూతన సహకార విధానమవలంబించబడిందని శ్రీ రంగారెడ్డి చెప్పారు. "ఉత్పత్తినిబట్టి వ్యవసాయదారునకు కావలసిన ఋణ సౌకర్యాలన్నీ కలిగించుటకు ఒక అభివృద్ధి దాయక పరపతి విధానం అవసరం అలాగయినచో రైతు అధికోత్పత్తికి లభ్యమగు ప్రణాళికలను, సౌకర్యాలను వినియోగించుకో గలుగుతాడు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయదారులకు ఋణసౌకర్యాల నిమిత్తం దాదాపు 160 కోట్లు అవసరమున్నవి. ఈమొత్తం తృతీయ ప్రణాళికాంతానికి 2 వందల కోట్లకు పెరుగవచ్చు" అని శ్రీ రంగారెడ్డి తెలిపారు. ఆదనపు భూమిని సాగుచేసి అధికోత్పత్తిని సాధించుటకు చేపట్టబడు పథకాలవల్ల యీ మొత్తం అవసరమౌతుందని ఆయన అన్నారు.

1955-56 నుండి 15 సంవత్సరాలలో వ్యవసాయదారులకు అవసరమగు దీర్ఘకాల పరపతి సౌకర్యాలను గూర్చి మాట్లాడుచు ద్వితీయ ప్రణాళికా కాలంలో 88 నూతన ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు నిర్వహింపబడినవని, వాటితో రాష్ట్రంలోని మొత్తం సంఖ్య 104కు పెరిగిందని. యీ బ్యాంకులు ఆంధ్ర, హైద్రాబాద్ సహకారభూమి తనఖాబ్యాంకులతో అనుబంధితమై యుండి వాటి నుండే ఋణాలను పొందుచున్నవని, భూముల సభివృద్ధి పరచుటకయి యీ బ్యాంకులువ్యవసాయదారులకు 1960-61లో 1.78 కోట్ల ఋణ మిచ్చినవని, 1955-56 యీ మొత్తం 63 లక్షలే యుండిందని మంత్రి శ్రీ రంగారెడ్డి చెల్లడించారు.

పరపతి సౌకర్యాలను 50 శాతము మేరకు తీర్చాలని వుద్దేశించిన ప్రకారం తృతీయ ప్రణాళిక తుది సంవత్సరంలో సహకార సంఘాల ద్వారా మీడియం స్వల్పకాల ఋణాల కయి 10 మరియు 60 కోట్ల పరిమితులు నిర్ణయించబడినవని, దీర్ఘకాల ఋణం 6 కోట్లతో సహా యీ మొత్తం అవసరమగు ఋణంలో 88.8శాతమే నని నాల్గవ ప్రణాళికాంతమున 50 శాతం వరకు సాధించుటకు తలపెట్టబడిందని మంత్రి చెప్పారు.

1961-62 లో టార్గెట్ కోట్లని, 60-61 లో 24 కోట్లే ఆశింపబడిందని మంత్రి తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ

శ్రీకాకుళం, జులై 10

శ్రీకాకుళం జిల్లా స్వతంత్రపార్టీ ఈ జిల్లాలోని ఇరువది అసెంబ్లీ స్థానాలకు, మూడుపార్లమెంటరీ స్థానాలకు వచ్చే జనరల్ ఎన్నికలలో తమ అభ్యర్థుల నిలబెట్టదలచింది ఈ స్థానాలకు పార్టీ అభ్యర్థుల లిస్టు గూడా సిద్ధము చేయబడినది.

రిక్షాడ్రైవర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదన

హైద్రాబాద్, జులై 10

ఐ. ఎన్. టి. యు. సికి అనుబంధంగా కల హైద్రాబాదు రిక్షాడ్రయివర్ల సంఘం నిర్వహించిన "రిక్షావాల"ల ఒకరోజు సమ్మె ప్రశాంతముగా సమాప్తమయినది.

పోలీసులు తీసుకొనే మామూళ్లు వారిజులుం అంతం కావాలని, స్వల్పరోడ్డు తప్పిరాలకుగూడా రిక్షాల పోలీసు స్టేషన్‌లలో పడవేసి ఉంచడం, లైసెన్సుకొరకుపెట్టే ప్రతిదరఖాస్తుకు ఒక రూపాయి కోర్టుఫీజుగా చెల్లించడం మానాలని కోరుతూ రిక్షాడ్రయివర్లు ఈ సమ్మె జరిపారు.

తెలతెలవారు తున్నప్పటి నుండే నగరవీధులలో కాన్పించే రిక్షాలు నేడు కాన్పించలేదు. పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు ముఖ్యముగా విద్యార్థినులు ఈ పరిస్థితివల్ల చాలా ఇబ్బందిపడ్డారు. అపలేరర్డిగా ఉండే ఆర్.టి.సి. బస్సులలో సీటుదొరకడం మహాగగనమయి పోయింది ఈరోజు. మోటార్ టాక్సీలు రిక్షాల సమ్మెవల్ల బాగా డబ్బు చేసుకొన్నాయి. మధ్యతరగతివారికి వీదలకు చౌకగా లభించే నరవాహనం (రిక్షా) విలువ ఎట్టిదో రిక్షాలు నడువనందువల్ల ఉత్పన్నమయ్యే ఇబ్బందులు ఎట్టివో పాఠారణ ప్రజానీకం చవిచూచారు.

యూనియన్ అధ్యక్షుడు జి. వెంకటస్వామి అధ్యక్షతన రిక్షా డ్రయివర్లు పెద్ద ఊరేగింపుతీసి చార్మినార్ నుండి సెక్రెటేరియట్ వరకువెళ్ళారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యను వారి ప్రతినిధివర్గం కలసి తమ ఇబ్బందులు ఏమిటో తాము కోరుతున్న సౌకర్యాలు ఏమిటో చెప్పుకున్నారు. యూనియన్ నాయకులు చెప్పిన అంశాల ముఖ్యమంత్రి సావధానముగా 45 నిముషాలపాటు విన్నారు. వానిని పరిశీలించి తగుచర్యలు తీసుకోగలనని హామీ యిచ్చారు. ఆ తర్వాత రిక్షాడ్రయివర్ల ఊరేగింపు సమావేశంగా మారింది. లీడర్లు సమ్మెఉద్దేశ్య మేమిటో వివరించారు

నగర కళాశాలల ముందు విద్యార్థుల ప్రదర్శనలు

ఫీజు తగ్గింపు సాధ్యంకాదని విశ్వవిద్యాలయ ప్రతినిధి వివరణ

హైద్రాబాద్, జులై 10

ఉస్మానియా విశ్వ విద్యాలయ అధికార్లు ప్రభుత్వ కళాశాలల ట్యూషన్‌ఫీజు హెచ్చించినందుకు విద్యార్థుల సైపవర్ కమిటీ సభ్యులు నేడు నగరంలోని వివిధ కళాశాలల ముందు శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు.

ఫీజు హెచ్చింపునకు నిరసనగా ఆందోళన ఒక వైపు సాగుతున్నా చాలామంది విద్యార్థులు ఫీజుచెల్లించారనే తెలుస్తున్నది. యూనివర్సిటీ ఆర్టు కాలేజి నిజాంకాలేజి ముందు విద్యార్థులు జట్లుగా చేరి ఫీజు చెల్లించవద్దని ప్రదర్శనల జరిపారు. ఫీజు హెచ్చింపును ఉపసంహరించాలని వ్రాయబడిన అట్టాల ధరించి విద్యార్థులు నినాదాలు చేశారు.

విశ్వవిద్యాలయ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో మాట్లాడుతూ ప్రదర్శనల్లో చాలా కొద్దిమంది విద్యార్థులే పాల్గొన్నారని విద్యార్థుల సంఘాలు ఏవీ ఈ వ్యవహారములో విశ్వవిద్యాలయ అధికార్లకు నివేదించుకోలేదని అవి ఈ ప్రదర్శనలందు పాల్గొనలేదని తెలిపాడు. ఈ నెల ఎనిమిదవ తేదిన సమావేశమైన యూనివర్సిటీ సిండికేట్ కొద్దిమంది విద్యార్థులు చేసుకొన్న విజ్ఞప్తుల చర్చించినదని యూనివర్సిటికి ప్రస్తుతముగాగల ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా ఫీజు తగ్గింపు సాధ్యపడదని సిండికేట్ పూర్వయోచనను బలపరచినదని ఫీజు హెచ్చింపు కొలది శాతము మాత్రమేనని ఇది కొత్తగా చేరే విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని ఈతను వివరించాడు.

యూనివర్సిటి నుండి నేడు వెలువడిన ప్రెస్ నోటులో ప్రస్తుత హెచ్చింపు తర్వాత గూడా అనుబంధ కళాశాలలు ఇతర విశ్వవిద్యాలయాలలో ట్యూషన్ ఫీజు విశ్వవిద్యాలయ కళాశాలలలోకన్నా హెచ్చేనని విశదం చేసినది.

కాంగ్రెస్ టికెట్‌కై దరఖాస్తులు

ఈనెలాఖరులోగా పెట్టుకోవాలని సూచన

హైద్రాబాద్, జులై 10

ద్విసభ్య నియోజక వర్గాలమినహా ఇతర అన్ని నియోజక వర్గాలనుండి వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ టికెట్ పై పోటీచేయు వారినుండి ఈనెల 31 వ తేదీలోగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి దరఖాస్తుల కోరుతున్నది. ద్విసభ్య నియోజక వర్గాల విభజనపై ఎలక్షన్ కమిషన్ విచారణపూర్తిచేసినతర్వాత ఆస్థానాలకుదరఖాస్తులుకోరబడగలవు.

ఇప్పుడు 151 అసెంబ్లీ నియోజకవర్గాలు 28 లోకసభ నియోజకవర్గాలకై ఎ.ఐ.సి.సి. దరఖాస్తుల కోరుతున్నది. జిల్లా కాంగ్రెస్ కమిటీలకు నియోజక వర్గాల లిస్టులుపంపబడినవి.

ప్రాతిపదిక విద్యా సంఘం నివేదిక

హైదరాబాదు, జులై 10

ఆంధ్రప్రదేశ్ ప్రాతిపదిక విద్య ప్రత్యేక సంఘము వారి నివేదికను ప్రభుత్వము ప్రకటించింది నివేదిక ప్రతులను, ప్రతి ఒక్కంటికి రు. 1.60 నయాపైసల చొప్పున చెల్లించి కొనుక్కోవచ్చును. యీ నివేదికపై ప్రజాభిప్రాయాలు స్వీకరించబడతాయి. తమ అభిప్రాయాలు తెలుపదలిచిన వారు వాటిని విద్యాశాఖ కార్యదర్శికి రెండు నెలలలోపుగా పంపించవలెను.

భారతీయ రాయబారి జె. ఎన్. ఖోస్లా

మార్షల్ టిటోకు అధికార పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, జూలై 10

యుగోస్లావియాకు భారతరాయబారిగా నియమితులైన డాక్టర్ జె ఎన్. ఖోస్లా బెల్‌గ్రేడ్‌లో యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు జులై 7 వ తేదీన తమ అధికార పత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంలో మాట్లాడుతూ భారత రాయబారి శ్రీ ఖోస్లా భారత యుగోస్లావియా దేశాలు రెండూ తమ ప్రజల జీవనప్రమాణాన్ని పెంచడానికై చేస్తున్న ప్రయత్నాలను గురించి వివరించారు. నూతన రాయబారికి స్వాగతంచెబుతూ అధ్యక్షులు శ్రీ టిటో భారత యుగోస్లావియా దేశాలమధ్య సామరస్యం ఇంకా పెంపొందగలదని తత్ఫలితంగా అంతర్జాతీయ రంగంలో శాంతిసహకారాలు నెలకొనడానికి అవకాశం కలుగగలదనీ ఆశాభావం వ్యక్తపరిచారు.

మరో రెండు శవాల ఆచూకీ

పడవ ప్రమాదానికి సంబంధించిన మరికొన్ని వివరాలు

హైద్రాబాద్, జులై 10

పశ్చిమ గోదావరిజిల్లా గొల్లవానితిప్ప దగ్గర ఎనమదుర్రు కాలువలో జులై 8వతేదీన మునిగిపోయిన పడవ ప్రమాదంనుంచి ఇప్పటికి 21 మంది ప్రాణాలతో బైటపడినట్లు ఆచూకీ లభించింది. డాడినరసమ్మఅనే మరొక ముసలామె కూడా పడవతో మునిగిపోయిందని తెలుస్తున్నది. ఆమె శవం ఇంకా దొరకలేదు. రెండు శవాల గుర్తులు కనుగొనటం జరిగింది. ఒకరు నర్సాపురంతాలూకా సమ్మలదీని సమీపంలోని ముళ్ళపర్రుకుచెందిన దుర్గమ్మ అనే ఆమెకూతురు అంధ్రేసు ముత్యాలమ్మ 18 సంవత్సరాలు. రెండోవారు అక్కడకుచేరువలో వున్న పెద్దపడిగపాలెం గ్రామానికి చెందిన లక్ష్మయ్య అనే ఆయన కుమారుడు గుబ్బల చిన్న నరసు, వయసు 25 సంవత్సరాలు డాది మంగమ్మ అనే ముసలామె ముత్యాలమ్మ అవ్వ.

ఇదివరకు ప్రకటించినట్లు పడవలో ప్రయాణంచేయ అనుమతివున్న సంఖ్య 11 కాదని 25అని తెలిసింది. పడవ ఆఖరున అంటె 1961 లో ధవళేశ్వరం పి.డబ్ల్యు.డి. వర్కుషాపులో మరమ్మతులుంచే చేయబడినవనీ ప్రమాదం సమయంలో మంచిస్థితిలోనే వున్నదని తెలిసింది జిల్లా కలెక్టరు 7-7-61 న ప్రమాదం జరిగినస్థలాన్ని సందర్శించారు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు అధ్యక్షతన ఒక సహాయక సంఘాన్ని రూపొందించారు తప్పిపోయినప్రయాణీకు లెవరయినావుంటే గాలించడం జరుగుతున్నది.

మంగోలియాకు రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జులై 10

మంగోలియా ప్రజాతిప్లవ దినోత్సవ సందర్భాన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మంగోలియా ప్రజారిపబ్లిక్ అధ్యక్షునికి ఈ క్రింది అభినందన సందేశము పంపారు:-

"మంగోలియా ప్రజాతిప్లవ దినోత్సవసందర్భాన భారతప్రభుత్వముతరపున, ప్రజలతరపున, నాతరపున, మీకు, మీ ద్వారా, మంగోలియా ప్రజలకు, ప్రభుత్వానికి, మా హార్దికమైన అభినందనలు. మీకు సౌఖ్య సంతోషాలు, మంగోలియా ప్రజలకు ప్రగతి సౌభాగ్యాలు కలుగాలని మా ఆకాంక్ష."

కేరళ వరదల పరిస్థితులు

స్వయంగా తెల్సుకొనేందుకై జులై 18న హఫీజు మహమ్మద్ రాక

త్రివేంద్రం, జులై 10

కేరళ వరదల పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకై కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజుమహమ్మద్ ఇబ్రాహీం జులై 18 న కొచ్చిన్ చేరుకోనున్నట్లు తెలిసింది. రాష్ట్రములో వరదలకు మిక్కిలి గురియైన ప్రాంతాలలో ప్రవీణులతో కూడి ఆయన రెండు రోజులపాటు పర్యటిస్తారు. రాష్ట్రంచే వరదబాధితుల సహాయానికై నియమింపబడిన ప్రత్యేకాధికారి గూడ వీరితోపాటు పర్యటిస్తారు. పరిస్థితులను గూర్చి కేరళ ముఖ్యమంత్రి కేంద్రమంత్రితో చర్చలుకూడ జరుపుతారట.

వరదల తీవ్రత చాలావరకు తగ్గిందని, ప్రభుత్వము వీలయినంత అధికముగా ద్రవ్యరూపములోనూ, యితరత్రా వరదబాధితులకు సహాయపడేందుకై దృఢ సంకల్పము కలిగియుందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరన్నారు. అంటువ్యాధులు వ్యాపించకుండా ఆరోగ్యశాఖ విస్తృతముగా నిరోధక చర్యలు వహించింది. ఇంతవరకు అంటువ్యాధులు యెచ్చటనూ తలెత్తలేదని యిచటి కందిన సమాచారాలవల్ల తెలిసింది.

థాయిలాండులో రైలు ప్రమాదం

బాంగ్‌కాక్, జులై 10

బాంగ్‌కాక్ చెన్‌గ్మెయి ఎక్సుప్రెస్ గత శనివారం రాత్రి పట్టాలు తప్పినప్పుడు 23 గురు చనిపోయారు. 84 గురు గాయపడినారు.

థాయిలాండ్‌లో జరిగిన రైలు ప్రమాదాలలో ఇది ఘోరమైనదిగా చెప్పబడుతున్నది.

యువకుల్లో సచైతన్య జాతీయ భావాలు

పెంపొందించుటకు వీలుగా విద్యా పద్ధతి మారాలని భావ సమైక్యతా సంఘ సమావేశము నారంభిస్తూ డా॥ శ్రీమాలి సూచన

న్యూఢిల్లీ, జులై 10

భారతీయయువకులలో సచైతన్య జాతీయ భావాలను అభివృద్ధి పరచుటకు వీలుగా విద్యా పద్ధతి మారాలని కేంద్ర విద్యా మంత్రి డా॥ కె.ఎల్. శ్రీమాలి, భావసమైక్యతా సంఘాధ్యక్షుడు డా॥ సంపూర్ణానంద్ నేడిచట అభిప్రాయపడ్డారు.

డా॥ శ్రీమాలి సంఘప్రథమ సమావేశాన్నారంభిస్తూ ఆశించిన వుద్దేశాలను సాధించుటకు యావద్భారతాన్ని దృష్టిలో నుంచుకొని ఒక విద్యావిధానాన్ని రూపొందించుట సాధ్యం అవునో కాదో భావసమైక్యతాసంఘం పరిశీలించవచ్చని సూచించారు.

జాతీయజీవనంలో భావసమైక్యతను అభివృద్ధి పరచుటకు విద్య ఎంతవరకు సహాయపడుతుందో తెలిసికొని, లాభదాయకమైన విద్యాభివృద్ధి కార్యక్రమాలను సూచించుటకు ప్రభుత్వము నియమించిన యీ భావసమైక్యతా సంఘ ప్రథమ సమావేశంలో సమ్యూనిస్టు ఎం. పి. ప్రొ॥ హీరేన్ ముఖర్జీ తప్ప మిగతాతొమ్మిదుగురుసభ్యులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యానంతరం విచ్ఛిన్నకర శక్తులు తిరిగి తలెత్తుటతో ప్రాముఖ్యము వహించిన జాతీయ సమైక్యతాభివృద్ధి సమస్యను గూర్చి డా॥ శ్రీమాలి మరియు డా॥ సంపూర్ణానంద్ వివరించారు.

దేశంలోని ప్రముఖ రాజకీయ, సాంస్కృతిక వర్గాలకు ప్రాతినిధ్యం కలిగియున్న భావసమైక్యతా సంఘం భావసమైక్యతను, సాంఘికసమానత్వమును సాధించుటకు విద్యావిధానం కడుసమర్థతతో పనిచేయునట్లు తగు సూచనలను చేయాలని డా॥ శ్రీమాలి ఆశించారు. కేవలం జాతీయ భావాలను మాత్రమే కలిగియుండక ఐకమత్యంతో నుండి దేశరక్షణకై సన్నద్ధులై యుండాలని యువకుల నుద్బోధించాలని ఆయన కోరారు.

విదేశీయుల దురాక్రమణ నుండి స్వాతంత్ర్యమును రక్షించుకొనుటను, సాంఘిక, ఆర్థిక సమస్యలను పరిష్కరించుకొనుటకు, విచ్ఛిన్నకరశక్తులతో పోరాడుటకు మనము పటుతరమైన జాతీయ సమైక్యతను సాధించాలని ఆయన తెలిపారు.

"స్వాతంత్ర్యపోరాట సమయంలో ప్రజలు భాషా, సాంస్కృతిక విభేదాలను మరచి ఒకే యుద్దేశాన్ని కలిగియున్నారు. స్వాతంత్ర్యానంతరము విడిపోయి తమ సాంస్కృతిక విభేదాలకు ప్రాముఖ్యము నివ్వజొచ్చారు. ఈ విధానం ప్రమాదకరమైంది. కనుక నిరోధించుట యెంతైనా అవసరం" అని డా॥ శ్రీమాలి చెప్పారు.

మనము చేపట్టిన సాంఘిక, ఆర్థిక, అభివృద్ధి బృహత్ప్రణాళికలు ఒకే జాతీయ భావాన్ని పెంపొందించుకోకున్న ఫలవంతం కాజాలవని ఆయన అన్నారు

జాతీయ భావాలకు పాఠశాలలు కేంద్రస్థానాలు కావాలి. తాము ఒకే జాతికి చెందిన వారమని తమ గత చరిత్ర గొప్పదని, భవిష్యత్తు ఆశాజనకముగా యుండని, తామొక గొప్ప జాతి వారసులమని, అందరికీ క్షేమమే తమ క్షేమమని పాఠశాలలు యువకులకు బోధించాలి.

జాతీయ సమైక్యతా సాధనలో ఉపాధ్యాయుని పాత్ర చాలాగొప్పది. కనుక యీ పథకములో ఉపాధ్యాయుని శిక్షణకు ప్రాముఖ్యము నివ్వాలని డా॥ శ్రీమాలి సూచించారు.

ఒక ప్రాంతాన్ని మరో ప్రాంతముతో కలుపునట్టి మత, సాంస్కృతిక విషయాలేవైనాయుంటే వాటిని పరిరక్షించాలని, అంతేకాకుండా జాతీయతాభావము సభివృద్ధి పరచుటకు లాభదాయకమైన చర్యలన్నిటినో అవలంబించాలని డా॥ సంపూర్ణానంద్ చెప్పారు. భావసమైక్యతా సంఘం ముఖ్యంగా విద్యావిషయాలకే పరిమితమైయుంది జాతీయ సమైక్యతా సాధనకు విద్య యెంతవరకు సహకరిస్తుందో యిది చూడాలని ఆయన తెలిపారు.

సంఘ సభ్యులుకూడ కొందరు ఉపన్యసించారు. ఈ సంఘములో ప్రొ॥ టి. ఎం. అద్వాని, శ్రీ ఎస్. ఎస్. హైజీ, శ్రీ ఎ. ఇ. టి. బారో ఎం పి; ప్రొ॥ ఎం. ఎస్. శ్రీనివాస్, శ్రీ ఆశోక మెహతా కూడ సభ్యులుగానున్నారు.

మాస్కోలో ఎన్‌క్రుమా

మాస్కో, జులై 10

సోవియట్ యూనియన్ పర్యటనకై ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా నేడు ఇక్కడికి వచ్చారు. వీరికి సోవియట్ అధ్యక్షుడు బెరెజ్‌నేవ్ ప్రధాని కృశ్చేవ్ ఇతర సోవియట్ నాయకులు స్వాగతం చెప్పారు.

బస్తర్ జిల్లా విభజన

భోపాల్, జులై 10

బస్తర్ జిల్లాను విభజించే ప్రతిపాదనను మధ్యప్రదేశ్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి డా॥ కె.ఎన్. కట్జూ తెలిపారు.

కాంగ్రెస్ ఎన్నికల నిధికి విరాళాలివ్వండి

పి.సి.సి. అధ్యక్షులు శ్రీపళ్ళంరాజు విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 10

కాంగ్రెసుకు ఆర్థికంగానూ, ఇతర విధాలనూ తోడ్పడి వచ్చే ఎన్నికలలో దానికి ఘన విజయాన్ని చేకూర్చాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ యం. పళ్ళంరాజు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాను పర్యటిస్తున్న శ్రీ పళ్ళంరాజు దేశాన్ని సమర్థంగా ముందుకు తీసుకోపోగల సంస్థ కాంగ్రెసే కావున దానికి ప్రజలు అన్నివిధాలా తోడ్పడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో మరేపాటవచ్చేఎన్నికల్లోకాసనసభ యొక్క అన్ని స్థానాలకుగాను కనీసం సగం వానికయినా అభ్యర్థుల నిలిపి పోటీ చేయగల శక్తి కల్గలేదని కాంగ్రెసు తప్ప మరే పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచజాలదని వీరన్నారు కాంగ్రెసు మినహా మరే పార్టీ పాలసీలు కార్యక్రమాలు ప్రజల తృప్తి పరచజాలవన్నారు. ప్రజాస్వామ్యములో కమ్యూనిస్టులకు విశ్వాసం లేదని వీరల అజ్ఞానాన్ని ఊతగాకొని వారు లాభపడుతున్నారని ఎ.పి.సి.సి. అధ్యక్షులు తెలిపారు. సోషలిస్టు స్వతంత్రపార్టీ వారి విధానా లెట్టివో తెలిపారు. అన్ని ప్రతిపక్షాలు ప్రజలలో అసంతృప్తిని రెచ్చగొట్టి జాతీయ సంఘటితత్వానికి భంగాన్ని ఆపాదిస్తున్నాయని కాంగ్రెసు దేశశ్రేయస్సుకు పనిచేస్తున్నదన్నారు.

కార్పొరేటర్ మహేంద్రజీకి శ్రద్ధాంజలి

హైదరాబాదు, జులై 10

బేగంపేటలో సెక్రెటేరియట్ భవనాల నిర్మాణ ప్రతిపాదనను చర్చించడానికి నేడు సమావేశమైన హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపల్ కౌన్సిలర్ మహేంద్రజీ మృతికి సంతాపాన్ని తెలిపే తీర్మానాన్ని ఆమోదించిన మీదట వాయిదా పడినది.

సమావేశానికి అధ్యక్షత వహించిన మేయర్ వేదప్రకాశ్ రుసాన్ సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించగా కె. ఆర్. అబ్బయ్య (కాం), సిరాజుద్దీన్ (మజ్లిస్), దేవేంద్ర పురి గోస్వామి (సో) బలపరచారు

పలువురు కార్పొరేటర్లు మహేంద్రజీ సేవల ప్రస్తుతించి వారికి శ్రద్ధాంజలి సమర్పించారు.

.....

గుజరాత్ కాంగ్రెసు విభేదాలు

న్యూఢిల్లీ, జులై 10

గుజరాత్ కాంగ్రెసులో ప్రస్తుతంగల విభేదాలు తాత్కాలికమేనని త్వరలోనే ఇవి సమసిపోయి ఐక్యభావం యథాప్రకారం విలసిల్లగలదని కాంగ్రెసు హైకమాండ్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

యు. పి. కాంగ్రెసు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్

జాతీయ సమైక్యతా సంఘ నివేదికను పరిశీలించిన వైనం

లక్నో, జులై 10

ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నిన్న శ్రీఅజిత్ ప్రసాద్ జైన్ అధ్యక్షతన సమావేశమై కాంగ్రెసు జాతీయ సమైక్యతా సంఘ నివేదికను పరిశీలించిందని ప్రధానకార్యదర్శి శ్రీ బనారసీదాస్ వెల్లడించాడు.

ఏ వర్గానికీ ప్రాముఖ్యత నివ్వకుండా సమైక్యతను సాధించాలని, మతపాతిక సమస్య శాశ్వత పరిష్కారానికి యిదొక్కటే మార్గమని కౌన్సిల్ అభిప్రాయ పడిందట.

కాంగ్రెసు సంస్థకు సంబంధించినంత వరకు సంఘ సూచనల నమలువరచ కౌన్సిల్ తీర్మానించింది యీ మధ్య జరిగిన ముస్లింకన్వెన్షన్ జాతికిమిక్కిలి కీడుచేసిందని కూడ అభిప్రాయము వెలిబుచ్చబడింది.

కాంగ్రెసు సూచనల ప్రకారము జాతీయసమైక్యతా సంఘం రాష్ట్రములోని మతపాతిక పరిస్థితులపై కాంగ్రెసు అధ్యక్షునకు ఒక నివేదికను సమర్పిస్తుంది.

డాక్టర్ ఎం. కె. పండిత్

ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజి మొహతెమీం ఉస్మానియా అనుపత్రి పెషెంట్స్ యిట్లు వ్రాయుచున్నారు: నేను గత కొలది దినములలో డాక్టర్ లుఖ్మాన్ గారిని కలియుట తటస్థించినది. వారిచే నా కంటి పరీక్ష చేయించితిని ఎందుకన నా కంటి అద్దములవలన బాధ కలుగుచుంటిని. నాకంటి పరీక్ష చేసినందుకుగాను వారు తృప్తికలిగి ఆనందము చేకూరినది మంచిగా పరీక్షించిరి. వీరు కంటి పరీక్షలో చాలా నేర్పరి అనుటలో ఏలాటి సందేహములేదు. వారు రెఫ్రాక్షన్ టెస్టు (కంటి పరీక్ష చేయు చీకటిగది)లో చాలనేర్పరి. నేను నా మిత్రులద్వారా వారి సంగతి విని నా వయస్సుకు అనువగు మంచి అద్దములు ఇవ్వగలరని నమ్మితిని నా నమ్మకము నిజమనిరుజువైనది. వారు పరీక్షించి యిచ్చిన అద్దములు ఇపుడు వాడుచున్నాను. చాల నమ్మకమైనవి. నా కండ్లకోరకు వారు యిచ్చిన మందులు చాల లాభకరమైనది. వీరి ప్రతిపని ప్రతిభావంతముగా ఉండునని నా అనుభవమువల్ల తెల్పుచున్నాను. వీరు తమ ప్రతిభతో చాల కాలము ప్రజా సేవ చేయుదురు గాక యని దేవుని ప్రార్థిస్తున్నాను. రెఫ్రాక్షన్ అనునది ఒక కళ మరియు డాక్టర్ గారు యీ కళలో అనుభవముగల ఉపాధ్యాయుడు.

సం॥ ఎం. కె. పండిత్,
(ఎం. ఎ. ఎం. ఆర్. సి. పి. డి. ఎం. టి. బి. డి.)
కాచీగూడ స్టేషన్ రోడ్డు, హైద్రాబాద్.

క్లెయిముల నివారణకై రైల్వేలకు తోడ్పడుట మీకు సహాయపడుటయే

సరిగా కాన రాకుండా లేక మార్క్ చేయకుండా సాధారణ పరుకులు లేక చిల్లర సామానుగల ప్యాకేజీలు రైల్వే వారి వద్ద క్లెయిము చేయకుండా పడి ఉంటాయి. ఈ విధంగా పూర్తి జాతికి మరియు వ్యాపారానికి కలిగే నష్టమును నివారించుటకై మీ సహాయము అవసరము.

ప్యాకేజీల లోపల వీలయినంత వరకు వానిని పంపువారి పేరు మరియు విలాసము ఇంకా ఎవరికి సంపబడు చున్నదో వారి విలాసమును వ్రాసిన స్లిప్ ల ఉంచవలెను.

ప్యాకేజీలు ఏ స్టేషన్‌కు చేరాలో పెద్ద అక్షరాలలో స్పష్టముగా సరిగా కాన్పించేలా వ్రాయాలి.

ప్యాకేజీలపై గల పాత మార్కులు తుడిచి వేయాలి.

తేమవల్ల సామాను నష్టమవకుండా ఉండుటకై పరియైన మందముగల వాటర్ ప్రూఫ్‌ను గాని లేక కనీసము '80' గేజిగల అల్కాథైన్ ఫిలిమునుగాని వాడవలెను.

క్లెయిముల నివారణకు రైల్వేలకు తోడ్పడి వ్యాపారమునకు జాతికి కలిగే నష్టాన్ని నివారించండి

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

ప్లవ సం॥ నిజ జ్యేష్ఠ బ॥ చతుర్దశి
తా. 10-13 మృగశిర ఉ. 8-41
పా. 5-[illegible] తెల్లు: 7-39 వరకు
(శ్రీశాలి వాహన శకము: 1883)
11-7-1961 మంగళ వారము

"అగమను నింబాంధు నఖిల, జగద్భరణపరు నమరార్తి సాగరనిభ బోధ గరిష్ఠు బంచకాజ్ఞు, గుణాత్మకు నిర్గుణత్వ శోభితుఁ గొలుతున్."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

11 జూలై 1961
మంగళ వారము

బహిరంగ స్థలాలలో భిక్షాటన

ఈవారము పత్రికలలో ప్రకటితమైన యొక వార్త దేశములోని వివిధ రాష్ట్రాలయందు బహిరంగ స్థలాలలో భిక్షాటనను నిషేధించుటకు తీసికొనిన చర్యలను వివరించుచున్నది. ఈ వివరణ ప్రకారము పశ్చిమబెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర, సౌరాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, మైసూరు, కేరళ రాష్ట్రాలలో భిక్షాటన నిషేధ చట్టాలు అమలులో నున్నవి. రాజస్థాన్, పంజాబు రాష్ట్రాలలో యిటువంటి చట్టమును అమలు జేయుటకు ఆలోచనలు జరుగుచున్నవి. మొత్తముమీద మన దేశములో బహిరంగ స్థలాలయందు భిక్షాటనము చేయు సమస్య ఒక పెద్ద సమస్యగా తయారైనది. ఈ సమస్యా పరిష్కారమునకు తగు చర్యలను తీసికొనవలసిన ఆవశ్యకత కలదు.

మన దేశములో యేప్రాంతానికి వెళ్ళినప్పటికిని బహిరంగ స్థలాలలో బిచ్చగాండ్రు అసంఖ్యాకముగా కనుపించుచుందురు. రైల్వే స్టేషన్‌లలో బస్సు స్టాండులవద్ద, హోటళ్ళ ముందు, వాణిజ్య వర్తకాలు జరుగు స్థలాలయందు యీ భిక్షుకులు కనుపించుచు రాకపోకలుగా వించు జనులను వేధించుచుండు నిదర్శనాలు కనుపించుచున్నవి. కొన్ని పట్టణాలలో రాజవీధుల యందలి కాలిబాటలను భిక్షుకులు తమ నివాసస్థానములను గావించుకొనుచున్న ఉదాహరణలు గూడ కనుపించుచున్నవి. కొన్ని సందర్భాలలో యిటువంటివారు దొంగతనాలను గావించుట గూడ జరుగుచున్నదని పోలీసు వార్తలు తెలుపుచున్నవి. ముఖ్యముగా మంచి ఆరోగ్యము మరియు శరీర పాటవము కలిగిన వారు, సోమరిపోతులై భిక్షాటనమునే ప్రధాన వృత్తిగా స్వీకరించు పరిస్థితి యెంతమాత్రము అభిలషణీయము కాజాలదు. కొన్ని ప్రచ్ఛన్నమైన యేజన్సీలు భిక్షాటనమును ప్రోత్సహించుచున్నట్లుగూడ చెప్పబడుచున్నది. ఈ విషయమై అవసరమైన పరిశీలన జరుగవలసి యుండును.

భిక్షుకులలో వికలాంగుల పరిస్థితి అత్యంత దయనీయమైనది. బహిరంగ స్థలాలలో వికలాంగులు పడియుండు దృశ్యము హృదయవిదారకమైనది. [illegible] కుష్ఠురోగులు తదితర [illegible] ఉండు. ఇందువలన యీ జాడ్యము సమాజములో వ్యాపించు ప్రమాదము కనుపించుచున్నది. అందు చేత వృద్ధులు, వికలాంగులు, కుష్ఠురోగులు మొదలైన రోగగ్రస్తులు బాజారులలో సంచరించు పరిస్థితిని నివారించవలసి యుండును. ఇందుకొరకు రక్షణ గృహాలను నెలకొల్పవలసి యుండును. ఇటువంటి రక్షణ గృహాలు కొన్ని ద్వితీయ ప్రణాళికా కాలమున ఆంధ్ర ప్రదేశ్, బీహారు, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీరు, కేరళ, మధ్యప్రదేశ్, మైసూరు, మద్రాసు, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఢిల్లీ త్రిపురా ప్రభుత్వాలు యేర్పాటుగావించినట్లు తెలియుచున్నది. ఇది ముదావహమైన విషయము. ఈ రక్షణ గృహాల సంఖ్యను తృతీయ ప్రణాళికా కాలమున తగురీతిగా పెంచి, వృద్ధులు, వికలాంగులు, రోగగ్రస్తులు బహిరంగ స్థలాలలో సంచరించు పరిస్థితిని నివారించవలసి యుండును.

మన రాజధానీ నగరమైన హైద్రాబాదులో భిక్షుకుల సంఖ్య చాల హెచ్చుగా నున్నది. ఈ భిక్షుకులలో అన్ని తరగతులవారు ఉన్నారు. కొందరు యేపనినైనను చేయుటకు కావలసిన ఆరోగ్యము కలిగినవారు; మరికొందరు వృద్ధులు, వికలాంగులు, రోగగ్రస్తులు. నగర వీధులలో భిక్షుకుల సమస్యా పరిష్కారమును గూర్చి మేము బహు పర్యాయములు సంపాదకీయముగా ఉద్ఘాటించియున్నాము. హైద్రాబాదు మ్యునిసిపల్ కార్పొరేషన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రాజధానీ నగరములోను మరియు యితర పట్టణాలలోను బహిరంగ స్థలాలలో సంచరించు భిక్షుకుల సమస్యను పరిష్కరించుటకు కావలసిన యేర్పాటులు చేయవలెనని కోరుచున్నాము.

ఉస్మానియా ఫీజు హెచ్చింపునకు సమరన

హైదరాబాద్, జులై 9

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫీజుల్లో ఈమధ్య హెచ్చింపు చేయబడినా ఇక్కడి ఫీజులు మనదేశంలోని మరే విశ్వవిద్యాలయముతో పోల్చి చూచినా తక్కువేనని యూనివర్సిటీ సిండికేట్ సభ్యుడొకరు అభిప్రాయపడినారు. రాష్ట్రప్రభుత్వ సలహాలపైనే ఈ హెచ్చింపు జరిగిందని ఆంధ్రా విశ్వవిద్యాలయ స్థాయికి ఇక్కడి ఫీజుల పెంచవలసినదిగా ప్రభుత్వంసూచించినదని ఈసభ్యుడు తెలిపారు ఇప్పటి ఉస్మానియా ఫీజులు ఆంధ్ర యూనివర్సిటీ ఫీజులకన్నా 50 శాతం తక్కువగా ఉన్నాయట.

ప్రస్తుత హెచ్చింపువల్ల విశ్వవిద్యాయానికి ఏటా లక్ష రూపాయలు లభించగలవు. ఈ మొత్తం విశ్వవిద్యాలయ విస్తరణ కార్యక్రమానికిఉపయోగించబడగలదు.

తొలి హిందీ కళాశాల

హైద్రాబాద్, జులై 10

ఈనెల 14 నుండి హిందీ బోధనాశాఖగా తొలి ప్రయు.సి. కళాశాల హైద్రాబాద్ నగరంలో ప్రారంభింపబడుతుంది. దీనికి కృష్ణదత్ ప్రిన్సిపాలుగా ఉంటారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి సరోజినీదేవి హాలులో ఈకళాశాలకు 14 వ తేదిన ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీసంజీవయ్య ఈకార్యక్రమానికిఅధ్యక్షతవహిస్తారు.

కుష్ఠురోగ నివారక మహాసభ

దేవగిరి, జులై 10

హిందీ కుష్ఠునివారణ సంఘఅధ్యర్యములో వచ్చే డిసెంబర్ నెలలో హైద్రాబాద్ నందు 8వ అఖిలభారత కుష్ఠురోగ నివారణ కార్యకర్తలమహాసభ జరుగుతుంది.

వ్యక్తిగొప్పతనముకన్నా సంస్థ ఔన్నత్యమే మిన్న

కరీంనగర్ జిల్లా కార్యకర్తల సమావేశములో శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రకటన

(ప్రత్యేక విలేఖరి)

కరీంనగర్, జులై 10

"వ్యక్తిఎంత గొప్పవాడైనా వ్యక్తికంటే సంస్థ చాలా గొప్పదనీ, వ్యక్తిగొప్పతనంకంటే సంస్థ గొప్పతనం చాలా పెద్దదనీ" అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 6 వ తేదీ సాయంత్రము జిల్లా కాంగ్రెస్ సంఘం ఇక్కడ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో వెల్లడించారు.

ఆంధ్ర దేశంలో గత ఎన్నికలలో కొంత మంది కాంగ్రెస్‌వాదులు ఓడిపోవటమును ప్రస్తావించి దానికి కారణం కాంగ్రెస్‌వాదులలో యున్న బలహీనతయే నన్నారాయన. గత పదునెనిమిది మాసాల కాలంనుండి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలలో చాలా మార్పులు వచ్చినవి. అయినా వాటి నన్నింటిని మరచిపోవాలని, అన్ని రాష్ట్రాలలోకంటే ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ సంస్థ ఎన్ని గ్రూపులున్నా చాలా పటిష్టంగా యున్నదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకన్న ప్రతి విషయంలో చాలా ముందంజ వేస్తున్నదని దీనికంతకూ నెహ్రూ నాయకత్వమే కారణమని నుడివారు శ్రీ రెడ్డిగారు.

దేశం స్వాతంత్ర్యం పొందిన దాదాపు ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు - దేశంలో ఎన్నో అభివృద్ధికర మార్పులను తీసుకొని వచ్చింది. ముఖ్యముగా భూ కమతాలు పారిశ్రామిక అభివృద్ధి పథకాలు మొదలగునవి యెన్నియో దేశ ఆర్థికాభివృద్ధికి చేయబడినవన్నారు.

స్వతంత్రపార్టీ, కమ్యూనిస్టుపార్టీలు సదా సర్వకాలం కాంగ్రెస్‌ను దుయ్యబట్టటమేకాని తాము ఏదిచేసేది ప్రజల ముందుంచలేదన్నారు. మంచి సలహాలు ఏపార్టీనుండి వచ్చినా కాంగ్రెస్ వాటిని శిరసావహించటానికి సిద్ధంగా యున్నదని తెల్పారు.

ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. రమాపతి రావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో కాంగ్రెస్‌వాదులంతా గ్రూప్ భేదాలను పక్కకునెట్టి కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. తాము ఇదివరకు ఒక గ్రూప్‌కుచెందినవారైనా ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరు తమలో తాము అర్థము చేసుకుంటున్నామని కాబట్టి (మీరు) కార్యకర్తలు కూడా గ్రూప్ రాజకీయాల కతీతంగా పనిచేయాలన్నారు.

సాయంత్రం మునిసిపల్ పార్కులో అసంఖ్యాకమయిన ప్రజాసమూహము పాల్గొన్న బహిరంగ సమావేశములో మాట్లాడుతూ, అఖిలభారతకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మత వైషమ్యాలను మన జాతినుండి పారదోలుటకు ప్రతి పౌరుడూ పని చేయాలన్నారు. ముస్లిం - హిందూ అనే భేదభావం మనలో రానీయరాదన్నారు. పదునాల్గు (14) భాషలు మాట్లాడే భారతీయులంతా ఒకేజాతికి చెందినవారనీ, వారు వేర్వేరు కాదనే భావాన్ని వెల్లడి చేయాలని కూడా శ్రీ సంజీవరెడ్డిగారన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీనిగురించి మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డిగారు, అది దేశమునకు సేవచేసే సంస్థ కాదనీ అది తాను సేవ చేస్తున్నా ననుకుంటే 12 వేల మైళ్ళ భూభాగమునకమ్యూనిస్టుపార్టీలైనా దురాక్రమణ జరిపితే భారత కమ్యూనిస్టులు ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నించారు. కాబట్టి కమ్యూనిస్టుపార్టీవారు విదేశ ఏజంట్లే తప్ప, జాతీయత వారిలో ఎంతమాత్రం లేదన్నారు. కాబట్టి కాంగ్రెస్ సంస్థను ఎక్కువగా బలపర్చవలసిందిగా శ్రీ సంజీవరెడ్డిగారు కోరారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీయుతులు కె. లొక్కారావు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, కె. రమాపతిరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొదలగువారు శ్రీ రెడ్డిగారికి ఇచ్చటికి 21 మైళ్ళదూరాన ఉన్న శనిగరం గ్రామం రాగానే అచ్చట మరియు తోటపల్లి- చర్లాపల్లి గ్రామాలవద్ద స్వాగతం చెప్పారు. దారిపొడుగునా ఘనమైన స్వాగతము ఇవ్వబడింది.

కరీంనగరం రహదారుల బంగ్లాలో కాంగ్రెస్ అధ్యక్షునికి శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణ రాజు, కె. బ్రహ్మానందరెడ్డి, రామచంద్రారెడ్డి, కొండా లక్ష్మణ్‌లకు జిల్లాకలెక్టర్ నూరుల్ హసన్ జాఫిరీ; వెంకటరమణారెడ్డి, యం. యల్. ఎలు, ఎం. పి. లు స్వాగతం చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి సపరివారముగా మర్నాడు ఉదయం హుజూరాబాద్ మీదుగావరంగల్లు వెళ్ళారు.

అల్జీరియా పోరాటంవల్ల ఫ్రాన్స్‌కు జరిగిననష్టం

ప్యారిస్, జులై 10

గత ఆరేండ్లుగా అల్జీరియా విప్లవంవల్ల ఫ్రాన్స్‌కు చెందిన 10200 మంది అధికారులు, సైనికులు చనిపోయారు ఈ సమాచారం నిన్న ఫ్రెంచిసాయుధ దళాల మంత్రి తెలిపారు.

ఈనష్టం 1954 నవంబరు 1 నుండి 1960 అక్టోబరు 31 వరకు జరిగినట్లాయన వెల్లడించారు.

ఇదే సమయంలో అల్జీరియాలో మరో 5 వేల మంది సైనికులు చనిపోయారు; 23 వేల మంది గాయపడ్డారు కూడా.

పోర్చుగీసునౌకమునుక

మొత్తం 34 గురి మృతి, పెట్రోలు, డీసెల్ నూనె, మందుగుండు సామగ్రి దగ్ధం

లూరెంకో (మార్క్వెస్, పోర్చుగీసు తూర్పాఫ్రికా), జులై 10

నట్టనడి సముద్రంలో మునిగిపోతూ ప్రేలుడు ప్రమాదాలవల్ల పూర్తిగా తగులబడిపోయిన ఒక పోర్చుగీసు నౌకలో ఉన్న నలుగురు నావికులు, 20-30 మంది ప్రయాణికులు చనిపోయారు. ఈ ప్రయాణికులంతాఆఫ్రికా కార్మికులట.

తినడే అను నది ముఖద్వారము వద్ద యీ పోర్చుగీసు నౌక సముద్రములో మునిగిపోయింది.

చనిపోయిన నావికులు నలుగురూ తెల్లవారట. మరికొందరు ప్రయాణికులు, సైనికులు అగ్నిప్రమాదము, ప్రేలుడుప్రమాదాలవల్ల గాయాలతో ఒడ్డుకు చేర్చబడ్డారని తెలుస్తున్నది.

ఈనౌకలోపెట్రోలు, డీసెల్ నూనె మందుగుండు సామగ్రి ఉండడముతో నౌక పూర్తిగా దగ్ధమయిపోయింది.

అనధికార అంచనాలనుబట్టిచూస్తే 250 మందివరకూ చనిపోయినట్లుతెలుస్తున్నది.



ప్రసిద్ధ అమెరికన్ చరిత్ర ప్రొఫెసరు డాక్టర్ ఎడ్వర్డు యంగర్ జూలై 11 న హైదరాబాదు వచ్చి నాలుగురోజులుంటారు. ఈయన ప్రస్తుతం ఇండియాలో 10 వారాలపాటు పర్యటిస్తున్నారు. డాక్టర్ యంగర్ జూలై 14 న ఉస్మానియా యూనివర్సిటీలో పొలిటికల్ సైన్సు సెమినార్‌లో ప్రసంగిస్తారు.

హీరాకుడ్‌డాం మీదుగా వరదనీరు పొర్లే ప్రమాదం

నది దిగువ ప్రాంతాలవారికి ఒరిస్సా ముఖ్యమంత్రి హెచ్చరిక

కటక్ నగరంలో నీరు ప్రవేశించ వచ్చునట

భువనేశ్వర్, జులై 10

ఈ వేళ మధ్యాహ్నం 1 గంట వరకు హీరాకుడ్‌డాం పూర్తిగావరద నీటితో నిండిపోయి డాంమీదుగా నీరు ప్రవహించి కటక్, పూరీ జిల్లాల్లోని డెల్టా భూములు మునిగిపోగలవని యీ ఉదయం ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ విజయానంద పట్నాయక్ ఒక హెచ్చరిక చేశారు.

రేపు ఉదయానికెల్లరూ మెరక ప్రాంతాలకు చేరుకోవలసిందని భద్రత గల చోటికి ప్రతివారూ చేరుకోవలసిందని ముఖ్యమంత్రి శ్రీ పట్నాయక్ కటక్ పౌరులనుకోరారు.

నేడే హెచ్చరిక ప్రకటనను ముఖ్యమంత్రి కటక్ రేడియో కేంద్రం నుండి ప్రసారంచేశారు.

కటక్ నగరం మాత్రంమునుక పాలు కాదని శ్రీపట్నాయక్ అన్నారు. నగరం దక్షిణాన ఉన్నకదపురి నది కట్టలు గండ్లు పడకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోడం జరిగిందని కూడా ఆయన చెప్పారు. కటక్‌కు ఉత్తరాన ఉన్న మహానందిలో మాత్రం వరదలు వచ్చి నీరు నగరంలో ప్రవేశించగలదని కూడా శ్రీ పట్నాయక్ హెచ్చరించారు.

హీరాకుడ్‌డాం దిగువ ప్రాంతాలవారు రేపు ఉదయం 7 గంటలలోపున భద్రతగల ప్రాంతాలకు చేరుకోవాలని శ్రీ పట్నాయక్ నిర్దేశించారు.

గత 12 గంటల్లోను నదీ పరీవాహ ప్రాంతాల్లో వానలే మీ తగ్గలేదనీ మహానందిమున్నగు ఉపనదుల్లో తీవ్రముగా వరదలు పెరుగుతూనే ఉన్నాయనీ ఆయనచెప్పారు. పైగా అమావాస్యకు సముద్రంలో వచ్చేపోటువల్ల యీ వరదనీరు సముద్రంలోకి ప్రవేశించకుండా వెనుకకే నెట్టివేయబడుతున్నదట.

ఖమ్మం కేంద్ర మల్టీపర్పస్ ఫలితాలు

ప్రభుత్వం కల్పించుకొని ప్రకటింప జేయాలని హీరాలాల్ విజ్ఞప్తి

ఖమ్మం, జూలై 10

కొందరు విద్యార్థులు తప్పు చేసినంత మాత్రాన అందరికీ శిక్ష విధించుట సమంజసం కాదని ఖమ్మం కేంద్రం నుండి మల్టీపర్పస్ పరీక్ష నిచ్చిన విద్యార్థుల ఫలితాలను ఆపివేస్తూ విద్యాధికారులు తీసుకున్న చర్యను పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరాయ్ హీరాలాల్ మోరియా విమర్శించారు.

ఫలితాలు ప్రకటించాల్సిన తేదీ గడిచి ఇప్పటికి రెండు మాసాలు కావస్తున్నది. కాని ఫలితాలింకా ప్రకటితం కాలేదు. అందువల్ల తల్లిదండ్రుల్లో ఆందోళన,విద్యార్థుల్లో నిరాశా నిస్పృహలు బయలుదేరాయి.

ఈ విషయమై శీఘ్రంగా విచారణ జరిపి తప్పు చేసిన విద్యార్థులను శిక్షించవచ్చు. తప్పు చేయని విద్యార్థుల ఫలితాలు కూడ తప్పుచేసిన వారి ఫలితాలతో బాటు ప్రకటింపకుండా యుండుట వారి భవిష్యదభివృద్ధిని మృగ్యంచేసినట్లు అవుతుంది. పరీక్షలో తప్పుచేయని విద్యార్థుల ఫలితాలను త్రైమాసిక షాణ్మాసిక పరీక్షల మార్కులను బట్టి అయినా నిర్ణయించాలి. ప్రభుత్వం యేలాంటి జాప్యం చేయకుండా యీ విషయంలో కల్పించుకొని ఫలితాలను ప్రకటింపజేసి విద్యార్థులకు మేలు చేయాలని శ్రీ హీరాలాల్ కోరారు.

నదీజలాల ఒప్పందం తిరగతోడే అవకాశమే లేదు

రాష్ట్రపబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ అల్లూరి యింజనీర్ల వార్షిక సమావేశంలో పునరుద్ఘాటన

హైద్రాబాద్, జులై 10

కృష్ణాగోదావరీ నదీజలాల పంపకం విషయంలో 1951వ సంవత్సరంలో చేసుకొన్న అంతర రాష్ట్రీయ ఒప్పందాన్ని సవరించుకొనే అవసరంగాని అవకాశముగానిలేదని రాష్ట్రపబ్లిక్‌వర్క్సు శాఖమంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు యిక్కడ నిన్న జరిగిన యింజనీర్ల సంఘ సమావేశంలో పునరుద్ఘాటించారు.

నిన్న ఆయన యింజనీర్ల సంఘ 6వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ చేసిన ప్రసంగంలో అనుభవజ్ఞులైన బొంబాయి, మద్రాసు, హైద్రాబాదు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు యిచ్చినసలహాల ననుసరించి నదీ జలాల వినియోగం విషయములో ఒక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు దీని దృష్ట్యా జరిగే నదీ జలాల పంపిణీవల్ల దేశం మొత్తముగా ప్రయోజనము పొందడానికి వీలున్నదని చెబుతూ యీ వ్యవహారం ముగిసి 12 ఏండ్లు పూర్తి అయిన మీదట తిరిగి దానిని తిరుగదోడటం విచారకరమని ఆయన అన్నారు. దురదృష్టవశాత్తు యీ అంశంపై కొన్ని ప్రాంతాలనుంచి రాజకీయాలు బయలుదేరిన కారణాన దేశ ఐక్యతకు భంగంవాటిల్లే ప్రమాద పరిస్థితి యేర్పడిందన్నారు. ఈరాష్ట్రానికి సంబంధించినంతవరకు యీ ఒప్పందము విషయంలో ప్రభుత్వం లోగడ తీసుకున్న నిర్ణయము మారబోదని దాని ప్రకారమే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విశ్వాసంతో తన కార్యక్రమాన్ని నిర్వహించుటకు పూనుకొంటుందని శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించిన పథకాలను త్వరలో అమలుజరిపే విషయంలో తన కెలాంటి సందేహంలేదని ఆయన స్పష్టంచేశారు.

సమావేశానికి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధ్యక్షత వహించారు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేస్తున్న యింజనీర్లకు యిచ్చే వేతనాలను హెచ్చించాలని, లేని పక్షంలో, రాష్ట్రం వెలుపలి ప్రాంతాల నుంచివచ్చే ప్రోత్సాహకరములైనఆహ్వానాలకు వారు ఆకృష్టులయ్యే అవకాశమున్నదని దానివల్ల రాష్ట్రం అలాంటి మేధావులైన యింజనీర్ల సహాయ సంపత్తులకు దూరమయ్యే పరిస్థితి యేర్పడగలదని నాగార్జునసాగర్ కాలువలశాఖ చీఫ్ యింజనీరు శ్రీజి.ఏ. సరసింహారావు సభలో పేర్కొన్నారు.

ఆయన యింకా యింజనీర్లకుతదితర సాంకేతిక నిబ్బందికి పరిపాలన నిర్వహణ బాధ్యతలను ఒప్పగించ వలసిన అవసరాన్ని గురించి ప్రస్తావించి,వీరిని ప్రయోగాత్మకంగా సచివాలయాలకు చెందిన వివిధ స్థాయిలలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ యింజనీర్లనుగా నియోగించాలని, జూనియర్ యింజనీర్లను జిల్లాలలో అభ్యుదయ కార్యక్రమాల నిర్వహణకై జాయింట్ కలెక్టర్ల హోదాలో నియమించాలని సూచించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య చేసిన ప్రసంగంలో ఛీఫ్ యింజనీర్ శ్రీజి.ఏ. సరసింహారావు చేసిన సూచనలను పేర్కొని సాంకేతిక విషయాలతో సంబంధంలేని బాధ్యతలను నిర్వహించే సాంకేతికనిపుణులకువాటినుంచివిశ్రాంతికల్పించాలన్న మరోప్రత్యామ్నాయ ప్రతిపాదనకూడ చేయబడిందన్నారు.

రాష్ట్రంలోని సాంకేతిక నిబ్బందికి ఉన్నత స్థాయిలో శిక్షణ లభించుటకు అవసరమయ్యే అవకాశాలు సాకల్యాలు కల్పించబడతాయని, యీ సబ్బందికి జీతాలు స్కేళ్ళు పెంపుచేసే విషయంలో అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ సంఘం సిఫార్సుచేయటం జరిగిందని వాటిని మంత్రి వర్గం పరిశీలిస్తున్నదని ఆయన వివరించారు.

యింజనీర్ల సంఘ అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి చేసిన స్వాగతోపన్యాసంలో యింజనీరింగ్ శాఖలో పనిచేయు సిబ్బంది యెదుర్కొంటున్న యిబ్బందులను వివరించి వాటిని పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

...—

వరదనీటిలోపడి ఇద్దరిమృతి

త్రిచూర్, జులై 10

రాపాల్ వద్ద వరదనీటితో నిండి ఉన్న ఒక వరిచేనులోపడి తండ్రి కూతురు చనిపోయారు. వీరు నీరు నిలిచిన రోడ్డు పైనడుస్తుండగా కాళ్ళు జారి పొలంలోపడి మృత్యువువాత పడ్డారు.

సామ్యవాదసమాజం దాని నాల్గు స్తంభాలు

మూడో ప్రణాళికలో అధికోత్పత్తి నిర్వహణకై హైద్రాబాదులో సమావేశం

శ్రీ ఎస్. కె. డే వివరణ

న్యూఢిల్లీ, జులై 10

తృతీయ ప్రణాళికలో ప్రస్తుతము కన్న 55 శాతము అధికోత్పత్తి సాధించడానికై జరుగవలసిన కృషి నిమిత్తము ఒకసంస్థా స్వరూపమిస్తూ జరుపబడవలసిన సమగ్రకార్యక్రమంగురించి యీనెలలో హైద్రాబాదులో జరిగే సమాజాభివృద్ధి వ్యవహారాల వార్షిక సమావేశము పరిశీలిస్తుందని కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు విలేఖరులకు చెప్పారు.

తృతీయ ప్రణాళికలో అధికోత్పత్తికై నడుములు విరిగేట్లు పనిచేయాల్సి వస్తుందనీ యీకృషి వ్యవసాయ రాబడులకన్న ఎక్కువగా అధికోత్పత్తిని నిర్వహించే సంస్థ వారికి ఎక్కువ అనీ శ్రీ డే పేర్కొన్నారు.

అధికోత్పత్తికై పంచాయత్ రాజ్ వ్యవస్థ, సహకార సంఘాలు ఎలా పూర్తిగా వినియోగింపబడాలా అన్న విషయము హైద్రాబాదు సమావేశం చర్చిస్తుందని శ్రీ డే ప్రస్తావించారు. రెండో ప్రణాళికలో జరిగిన అధికోత్పత్తి కృషిపట్ల తాను సంతృప్తి పొందాననీ తనమంత్రిత్వశాఖ చేసిన కృషి తగిన ఫలితాలనిచ్చి అధికోత్పత్తికి పునాదిగా నిలించిందనీ శ్రీ డే అన్నారు.

హైద్రాబాదులో జరిగే సమాజాభివృద్ధి వ్యవహారాల వార్షిక సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జులై 18న ప్రారంభిస్తారు. ప్లానింగ్ కమీషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీవి. టి. కృష్ణమాచారి అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశము వారము దినాలు సాగుతుంది.

నేడు విలేఖరుల గోష్ఠిలో శ్రీ డే ప్రసంగిస్తూ పంచాయత్ రాజ్, సహకార సమాజం, ప్రభుత్వ, ప్రయివేటు రంగాల సమన్వయ పథకమే సామ్యవాదరీతి సమాజమని తానునిర్వచించుకుంటున్నానన్నారు. పంచాయత్ రాజ్యము రాజకీయ ప్రజాస్వామ్యమనీ, సహకార సమాజం, ఆర్థిక ప్రజాస్వామ్యమనీ కూడా శ్రీ డే నిర్వచించారు. అలాగే ప్రభుత్వ రంగము అంటే పారిశ్రామిక ప్రజాస్వామ్యమనీ,

రప్పక దర్శించండి:

ఆబిడ్స్‌రోడ్‌లోని మూసా బిల్డింగ్స్‌లో 16-7-1961 ఆదివారం

గొప్ప వేలం

హైద్రాబాద్ ప్రముఖుల భవనములనుండి సేకరించబడిన వస్తువులు మరియు కుమారి హిల్డా మ డ్‌గిల్ ఎస్టేట్ యొక్క చరాస్తులును ఆంధ్రప్రదేశ్ ఆఫీసియల్ ట్రస్టీ సూచనల ప్రకారం వేలం వేయబడును.

క్యూరియోస్. పూర్వపు చైనా విగ్రహములు, ఇంగ్లీష్ క్రాకరీ, కట్లరీ, గ్లాస్‌వేర్. ఇ. పి. వేర్. పాండిలరీలు, బ్యాస్కెట్లు, తివాచీలు, డ్యూరీలు, ఫ్రెంచి మ్యూజికల్ బెడ్, జర్మన్ పియానో, రిఫ్రిజిరేటర్. విద్యుత్ పంకాలు, ఇనప్పెట్టెలు, అలంకరణ వస్తువులు, ఫర్నిచర్.

జూలై 14, 15 తేదీలు శనిఆ.

జె. మూసా అండ్ సన్స్,

ప్రఖ్యాత, ప్రభుత్వ అండ్ పబ్లిక్ ఆక్షనీర్స్,
బ్రాంచి; మూసా బిల్డింగ్, ఆబిడ్ రోడ్.
ఫోన్: 4549.

హలో మోటారిస్ట్స్!

మరల ఇప్పుడు మేము మీసర్వీసులోవున్నాము.

అన్ని విధములైన రిపేర్లకు, అప్‌హోల్‌స్ట్రీవర్కు, బ్యాటరీ చార్జింగ్, పెయింటింగ్ మొదలగువాటికి మీ కార్లను, జీపులను ట్రక్కులను పంపించండి.

అదనపు చార్జీలేకుండా మిమ్ముల తృప్తిపరచెదము.

రిలయన్స్ ఆటోమోబైల్స్

ఫతేమైదాన్ : హైదరాబాద్- (ఆం. ప్ర.)
(K. P.) ఫోన్: 2761.

విజయవంతమైన 49 వ వారం!

నూతనముగా 8,000 అడుగుల వార్తా ఫిలిమ్ చూపబడుచున్నది.

కె. ఆసిఫ్ మొగల్-ఎ-ఆజం

ప్యాలెస్ హైద్రాబాదు.
ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45 మరియు 9-30 గం॥
(Babar) —కెమిసీ విడుదల.

8 వ సంయుక్త వారం!

మద్రాసు సినీలేబరేటరీ సమర్పించు జూపిటర్స్:

కత్తి పట్టిన రైతు

తా॥ ఎమ్. జి. రామ్‌చంద్రన్, పద్మిని. రాజసులోచన, నంబియార్, తంగవేలు, ఎం. సరోజ, టి. మధురం.

రాహత్ రీగల్
ముషీరాబాద్ బైరతాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥

సెలెక్ట్- బొల్లారం
ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారం!

అడుగడుగునా అనుమానాస్పదములతో ఆకర్షణీయ సాంఘిక గాథ.

వారంట్

(వయోజనులకు మాత్రం)

సంగీతం: రోషన్.

తా: ఆలోక్ కుమార్, పకీల పతంజలి, రాజ్ మెహర.

లిబర్టీ ప్రకాష్
బషీర్‌బాగ్. మంగళ్ హాట్.
నేడు 2 ఆటలు: 6-30, 9-30.

మరియు

గుల్జార్ - బొరంగాబాద్

—అన్నపూర్ణ విడుదల.
(Nima)

జూలై 11, 12, 13 తేదీలలో

సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీలు

సదారమ

జానకి. రాజ్‌కుమార్, రేలంగి.

కమల్ టాకీస్
చాదర్‌ఘాట్.

9 వ సంయుక్త వారం!

సిందూర్ ఫిలిమ్స్ సమర్పించు

ఎవరు దొంగ?

తా: బి. సరోజాదేవి. ఉదయకుమార్, వీరప్ప.

జగత్ రామేశ్వరి
హైదరాబాద్ మిట్టాలగూడ
బైహిరీ సూర్యాపేట్
ఆటలు: 6-0, 9-30.
—ఉదయశ్రీ విడుదల.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం, జులై 12

410.4 మీ (734 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె-వా, 7-15 వి ఎస్. అనంత రావు: వీణ, 7-45 సంగీతశిక్షణ. 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12.10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 లయవిన్యాసము, 1-50 తె-వా, 2-00 శాస్త్రీయ సంగీత 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక పత్రికటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ముఖాముఖి (2 వ భాగం), 7-00 తె-వా, 7-15 ప్రసంగము (హిందీ). 7-30 శ్రోతలు కోరినపాటలు, 8-00 నాటిక (విజయవాడనుండి రిలే), 8-30 ద్రాక్ష పెంపకం: ఇంటర్వ్యూ, 8-45 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్ ఖంబావతి, 9-00 ఆం-వా, 9-15 ఉ.వా. 9-30 ఢిల్లీనుండి రిలే, 9-50 సుగమ్ సంగీత్, 10-00 కమలాదేవి ధనశ్రీ: ఖయాల్ మల్హార్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ [7140 కిలోసై]

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 క్లారినెట్: నిలయవిద్వాంసుడు, 12-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 వి. ఎస్. అనంతరావు: వీణ. 2 30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ 4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె.వా. 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎవలె. 9-15 సంగీత నాటక గీతాలు: ఆముక్త మాల్యద నిర్వహణ: ఎమ్ వె రావు. 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

257.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని, (హైద్రాబాద్‌నుండిరిలే) 6-55 ప్రసారవిశేషాలు, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ ఎ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలిత సంగీతం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండిరిలే), 12-10 వేణువు: నిలయ విద్వాంసుడు, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 మహిళా సమాజం (హైదరాబాదునుండిరిలే), 10-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 బొమ్మరిల్లు పాటలు, హైద్రాబాద్ నుండి రిలే), 7-45 యెంకిపాటలు: నిలయ విద్వాంసులు, 8-00 కిట్టూరి రాణి నాటిక రచన: ఎస్.పి విఠల్, 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 8-45 సన్నిహిత సంప్రదాయాలు సమర్పణ: ఎస్.కృష్ణస్వామి, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: పి సీత, ఎ. సత్యవతి, 9-30 ఆంగ్లంలో ప్రసంగం, 9-50 ఎ. జయలక్ష్మి: వయోలిన్, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

నగరంలో రిక్షావాలాల సమ్మె

ఆర్. టి. సి. అదనపు బస్సులు నడిపినా తగ్గని సమ్మర్దం

హైద్రాబాద్, జులై 10

నగరములోని రిక్షావాలాలందరూ నేడు సమ్మె చేశారు.

సమ్మెదారులు గుంపులుగా చౌరాస్తాలవద్దనేరి ఎవరైనా రహస్యముగా రిక్షాలు త్రొక్కుతున్నట్లయితే వారిని కూడా మందలించి సమ్మెలోచేర్చారు.

పాఠశాలలకు, కార్యాలయాలకు వెళ్ళే వారి నిమిత్తము ఆర్. టి. సి. వారు కొన్ని బస్సుల్ని అదనముగా నడిపినప్పటికీ రద్దీ ఎక్కువగానే ఉండి చాలమంది కాలినడకన పోవాల్సి వచ్చింది.

హైదరాబాదులో జాతీయ గ్రంథాలయ స్థాపన

అవసరమని ముఖ్యమంత్రి ప్రస్తావన: స్టేట్ లైబ్రరీ విస్తరణ భవన ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జులై 10

ప్రజలను విజ్ఞానులను చేయుటకై జాతీయ గ్రంథాలయ మొక దానిని హైదరాబాదులోని మంచి అనువైనతావులో నెలకొల్పే అవసరమున్నదని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న యిక్కడి రాష్ట్ర కేంద్ర గ్రంథాలయ ఆవరణలో రూ. 9 లక్షల ఖర్చుతో అదనముగా నిర్మించిన కొత్త భవనాన్ని ప్రారంభిస్తూఅన్నారు.

ముఖ్యమంత్రి యీసందర్భములో చేసిన ప్రసంగములో జాతీయ గ్రంథాలయాన్ని యిక్కడ నెలకొల్పే విషయాన్ని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖకు నివేదించటం జరిగిందని కాని అక్కడినుంచి యింతవరకు యేలాంటి జవాబు రాలేదన్నారు. దినదిన ప్రవర్ధమానముగా వృద్ధిఅయి విలసిల్లుతున్న ఆంధ్రప్రదేశ్ రాజధానీ నగరములో జాతీయ గ్రంథాలయ మొక దానిని నెలకొల్పాలన్న ప్రతిపాదన సహేతుకమైనదని ఆయన పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వపు కోరికను మన్నించకుండా వుండేందుకు కారణ మేమీ కనపడటం లేదన్నారు.

గ్రంథాలయాలలో పనిచేయుటకు దీనిలో శిక్షణ పొందిన సిబ్బందిని నియమించవలసిన అవసరమున్నదని, గ్రంథాలయోద్యమాన్ని బాగా విస్తరింపచేయుటకై రాష్ట్రములోని కొందరు అధికారులకు విదేశాలలో శిక్షణ యిప్పించటము మంచిదని శ్రీ సంజీవయ్య అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు.

రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు యీకార్యక్రమానికి అధ్యక్షతవహిస్తూ ప్రజలలో గ్రంథపఠనపట్ల ఆసక్తి కలుగునట్లు కృషి చేయాలని సలహా యిచ్చారు రాష్ట్ర ప్రభుత్వము గ్రంథాలయ చట్టము లాంటి చర్యలు తీసుకొంటున్నదని, గ్రంథాలయాలలో అవసరమయ్యే భాండాగారులకు శిక్షణ ఇప్పించుటకై చర్యలు తీసుకోబడుతున్నాయని రాష్ట్రములో 8 విశ్వవిద్యాలయాలలోను గ్రంథాలయ నిర్వహణలో శిక్షణ తరగతులు ప్రారంభించబడ్డాయని ఆయన పేర్కొన్నాడు.

రాష్ట్ర పౌర గ్రంథాలయాలశాఖ డైరెక్టర్ డా॥ రాంలాల్ అతిథులకు సభికులకు స్వాగతము చెప్పి కొత్తగా నిర్మించబడిన యీబ్లాక్‌లో సాంస్కృతిక సాంఘిక విద్యావిషయక కార్యక్రమాలు నిర్వహించుకొనుటకు వీలు కల్పించబడుతుందని తెలియ చేశారు.

పౌరగ్రంథాలయాలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. రాఘవరెడ్డి రాష్ట్ర గ్రంథాలయ వార్షిక నివేదికను అందజేశారు.

గుజరాత్ ముఖ్యమంత్రికి శ్రీ మురార్జీ సలహా

ఈ సారి ఎన్నికల్లో పోటీచేయవద్దని

న్యూఢిల్లీ, జులై 10

వచ్చే జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక సందర్భంగా 10 సంవత్సరాల నిబంధనను అమలు జరుపాలా లేదా అన్న విషయమై గుజరాత్ కాంగ్రెసు నాయకులు ఒక అంగీకారాన్ని నిన్న సాధించలేక పోయారు.

నిన్న జి. పి. సి సి. ఎన్నికల కమిటీ సభ్యులను కలిసి కేంద్రార్థిక మంత్రి శ్రీ మురార్జీదేశాయి చర్చలు జరిపారు. జీవరాజ్ మెహతా మరి ఆతని మంత్రి వర్గ సభ్యులు యీమారు పోటీ చేయకుండా ఉపసంహరించుకోవలసిందని శ్రీ మురార్జీ సలహా యిచ్చారట

సూరత్ నగరమంతా జలమయం

సూరత్, జూలై 10

ఈ ఉదయం 6 నుండి 8న్నర లోగా సూరత్ నగరంలోను పరిసరాల్లోను కుంభవృష్టి కురిసిన ఫలితంగా సూరత్ నగరం ఒక చిన్న సరస్సుగా మారిపోయింది.

నగరంలో కొన్ని చోట్ల 7,8 అడుగులలోతు నీరుకూడా నిలిచింది. పడవలు వాడకంలోకి తేబడ్డాయి.

నేడు పడినంత వర్షం 1954 లో ఎప్పుడో పడినట్లు రికార్డులున్నాయి బహుశా నేటి వర్షం అంతకు మించినదేనని తెలుస్తున్నది. నేడు పడిన వర్షం 20 సెంటిమీటర్ల వరకూ ఉంది. సూరత్‌లో శనివారంనాడు వర్షాలు ప్రారంభమయ్యాయి. గత 25 గంటల్లోను 75 సెంటిమీటర్ల వర్షం పడింది.

ఇంకా చినుకులు పడుతూనే ఉన్నాయి.

రైలు - బస్సు ఢీ

దక్షిణ ఫార్మోజాలో 49 మంది మృతి

తైపే, జులై 10

నిన్న దక్షిణ ఫార్మోజాలో సెలవు విహారార్థం వెళ్తున్న వారితో నిండి ఉన్న ఒక రైలు, మరో బస్సు ఢీకొన్నందున 49 మంది చనిపోయారు, 27 మంది గాయపడ్డారు.

చనిపోయినవారంతా బస్సులో వారే.

కుష్ఠువ్యాధి సుఖవ్యాధి కాదు

ఆయుర్వేద డాక్టర్ శ్రీ లక్ష్మణ్ బాబూరావు స్పష్టీకరణ

హైద్రాబాద్, జులై 10

ఇతర రోగాలవలె కుష్ఠువ్యాధిని కూడా నయం చేయవచ్చని, ప్రజలకు రోగ నిరోధక విషయాలను గూర్చి బోధించిన అరికట్టుటకు వీలుందని, కుష్ఠువ్యాధి సుఖవ్యాధి కాదని, గత రాత్రి రోమల్‌గూడ సమీపాన కోవాస్ జీ జీవన్‌జీ స్మారక లేబొరేటరీలో "కుష్ఠువ్యాధి మరియు దాని చికిత్స" అను అంశంపై ఉపన్యసిస్తూ ఒక ఆయుర్వేదవైద్యుడు శ్రీ లక్ష్మణ్ బాపూరావు అభిప్రాయపడినారు. కుష్ఠు రోగులను వైద్యాలయాలలో చేర్చుకొని శ్రద్ధతో చికిత్స చేయుటకు బదులు దూరంగా ఉంచుటకు చేయు ప్రయత్నాలను ఆయన నిరసించారు. కుష్ఠువ్యాధి సోకిన వారిని కుష్ఠులు అనేబదులు "కుష్ఠురోగులు" అనాలని ఆయన సూచించారు.

జెనీవాకు శ్రీ మీనన్ ప్రయాణం

న్యూఢిల్లీ, జులై 10

లావోస్ అంతర్జాతీయ సమావేశానికి హాజరయ్యేనిమిత్తం భారత రక్షణ మంత్రి శ్రీ వి.కె.కృష్ణమీనన్ ఈవేళ ఢిల్లీనుండి బొంబాయికి వెళ్ళారు.

జెనీవాలో తాను లావోస్ తటస్థ వాద మాజీ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమాను, అమెరికా ప్రత్యేక ప్రతినిధి ఆవరిల్ హారిమన్‌ను కలియగలనని ఆయన అన్నారు.

జెనీవాకు బయలుదేరేముందు శ్రీ కృష్ణమీనన్ ప్రధాని శ్రీ నెహ్రూను కలిసి సంప్రదించారు.

జబల్పూరులో తీవ్ర వర్షాలు

నర్మదానది నీట వంతెనల మునుక

జబల్పూరు, జులై 10

నిన్నటి నుండి జబల్పూర్‌లో 8 అంగుళాల వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయినాయి. నర్మదానది నీటిమట్టం పెరిగి జబల్పూరు-నాగపూర్ రహదారిలోని తిల్వారాఘాట్ వంతెన మునిగిపోయిఉంది. జబల్పూర్, కుండ్లా రహదారిలోని వంతెన కూడా మునిగి పోయింది.

విషాన్నంవల్ల 70 మందికి అనారోగ్యం

చెరనో (మధ్య ఇటలీ), జులై 10

ఇక్కడ ఒక వివాహ సందర్భంగా జరిగిన ఒక విందులో విషాన్నం తిన్నందున 70 మంది ఆసుపత్రిలో చేర్చబడ్డారు. వీరిలో 18 గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆసుపత్రిలో 16 గురి పరిస్థితి తీవ్రంగా ఉన్నది.

ఇండియా విదేశాంగవిధానానికి అమెరికా గౌరవం

దౌత్య ప్రతినిధిగా తాను సాధించిన కృషినిగురించి శ్రీఛాగ్లా వివరణ

బొంబాయి, జులై 10

వాషింగ్టన్‌లో భారత రాయబారిగా రెండున్నర సంవత్సరాలు పని చేసిన శ్రీ ఎం.సి. ఛాగ్లా నిన్ననిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ అమెరికాలో కూటమి వ్యతిరేకతటస్థ విధానము గౌరవార్హం కావించడమే తన పదవీ కాలంలో సాధించిన పని అని పేర్కొన్నారు.

నిన్న సాయంత్రమే ఆయన బొంబాయిచేరారు. తాను బయలుదేరేప్పుడు ఒక అమెరికన్ ప్రముఖుడు అభిప్రాయం వెల్లడించినట్లు ఉభయ దేశాలమధ్య సంబంధాలు చాలాఉన్నత స్థాయిలో ఉత్తమంగా ఉన్నాయన్నారు.

ఇండియానుండి పంచదార కొనుగోలు, ఎయిడిండియా క్లబ్ సహాయం మున్నగు అంశాల్ని ఆయన ప్రస్తావించారు. అంతేకాక కాంగో, లావోస్ ఐక్యరాజ్యసమితి రంగాల్లో ఇండియా అమెరికాకు చాలా సన్నిహితంగా ఉంటున్నదని శ్రీ ఛాగ్లా పేర్కొన్నారు.

తాను అమెరికాకు రాయబారిగా వెళ్లినప్పుడు తటస్థ స్థితిఅంటే అమెరికన్లు సహించే స్థితిలో లేరనీ కాని ఇప్పుడు ఆఫ్రికాఆగ్నేయాశియాల్లోని కొత్తగా స్వతంత్ర మైనదేశాలు తటస్థ స్థాయిని ప్రదర్శించడము ఎక్కువ తాటస్థ్యమంటే అమెరికను గౌరవించే పరిస్థితి ఏర్పడిందనీ కూడా శ్రీఛాగ్లా అన్నారు. భారతదేశము స్వాతంత్ర్య ప్రాప్తి నాటినుండీ కూడా కూటమి వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తూ వచ్చింది అయితే మొదట్లో ఈవిధానాన్ని అమెరికా దుయ్యబట్టింది కొన్నాళ్లవరకూ తీవ్రంగా విమర్శకు గురయ్యాం. కాని యీనాడు భారతదేశ విదేశాంగ విధానాన్ని అమెరికా ఆమోదించి ఇండియా సరైన పద్ధతినే అనుసరించిందని భావిస్తున్నది. ఇది చెప్పడానికి ఎంతో గర్విస్తున్నాను అని శ్రీఛాగ్లా వివరించారు.

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ కూడా భారత ప్రధాని నెహ్రూను కలియాలని ఎంతో ఆతురత చెందుతున్నాడనీ యిరువురు ప్రముఖులూ వీలున్నంత త్వరగా సమాలోచనలు జరుపుకొనడం అవసరమని తానుభావిస్తున్నాననీ కూడా శ్రీఛాగ్లా తెలిపారు.

రాజస్థాన్ మంత్రుల రాజీనామాల ఉపసంహరణ

జైపూర్, జులై 10

రాజస్థాన్ ప్రభుత్వపు ఇద్దరు ఉపమంత్రులు పూనమ్‌చంద్ విష్ణోయి దౌలత్‌రాం శరణ్‌లు తాము ఇంతకు క్రితం ఇచ్చినరాజీనామాలనుఉపసంహరించుకున్నారు.

గుడిపల్లి గ్రామంలో కొత్తగా 9వ తరగతి ప్రారంభం

గుడిపల్లి, జులై 10

గుడిపల్లి గ్రామములో నూతనముగా తొమ్మిదవ తరగతికి ఈ నెల 1వ తేదీన జిల్లాకలెక్టరుచే ప్రారంభోత్సవము జరిగినది. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి స్థానిక గ్రామపంచాయతీ ఆధ్వర్యమున యేర్పాటు చేసిన బహిరంగసభకు అధ్యక్షత వహించిరి. గుడిపల్లి గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సైమర్ పాల్టు సెంటర్ స్థాపనకు జరుపుచున్న కృషిని తొందరలో ప్రభుత్వమునకు విన్నవించి తగు ఏర్పాట్లు చేయుటకు కలెక్టరు హామి యిచ్చిరి. శ్రీ నరసింహారెడ్డి (సర్పంచ్) సన్మాన పత్రము సమర్పించిరి. పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి పాఠశాలాభివృద్ధికి గ్రామపంచాయతీ మరియు ప్రజలు చేసిన కృషిని ప్రశంసించుచు భవిష్యత్తులో పాఠశాల ఉన్నత స్థాయినిపొందుటకు తానుప్రయత్నించగలనని హామీ యిచ్చిరి. పాఠశాల నిర్మాణమునకు శ్రీ విడియాల రాములు, శ్రీ గురులింగము గ్రామ పంచాయతీకి ఇచ్చిన విరాళమునకు చైర్‌మన్‌గారు తన సంతోషమును వెలిబుచ్చిరి. శ్రీ కొండల్ రావు ఆడ్వొకేటు విద్యార్థుల క్రమశిక్షణ గురించి విపులముగా విన్నవించిరి. శ్రీ పాండురంగారావు (హెడ్మాస్టర్) వందన సమర్పణము గావించిరి.

రాజభవన్ చపాసీ హత్య కేసులో ఇద్దరి అరెస్టు

హైద్రాబాదు, జూలై 10

రాజభవన్‌లో ఫ్యూన్‌గా పనిచేసే మహమ్మద్ పాషా అనే వాని హత్య కేసు సందర్భంలో మహమ్మద్ జీన్ హాసన్‌ను ఖలీఫ్ అనే మారుపేరుగల యిబ్రాహింపా అనే వానిని నగర పోలీసు (నేరాల శాఖ) సిబ్బంది నిన్ననిర్బంధించింది. హత్యకుగురిఅయిన మహ్మద్ పాషాను యీ నెల 1వ తేదీ రాత్రి అమీరుపేటలో తన యింట్లో భార్యా బిడ్డలతో నిద్రిస్తుండగా హత్య చేయటం జరిగింది.

14-7-61 శుక్రవారం నుండి విడుదల

తా: ఎన్. టి. రామారావు, అంజలి, గుమ్మడి, కృష్ణకుమారి, చలం. రేలంగి, సూర్యకాంతం, గిరిజ.

ప్యారడైజ్ సికింద్రాబాద్. రాజరాజేశ్వరి వరంగల్. తదుపరి మార్పు: సాగర్ హైద్రాబాద్.

అశోక్ -నిజామాబాద్.

—ఈస్టు ఇండియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి

కె. పి. ఆర్. ప్రొడక్షన్స్ వారి

కన్న కొడుకు
(తెలుగు)

దర్శకత్వం: కృష్ణారావు. నిర్మాతలు: K. ప్రభాకరం & M S. బాబు.

తా॥ జగ్గయ్య, దేవిక, రామకృష్ణ, కృష్ణకుమారి, రాజవాల, రమణారెడ్డి, బాలకృష్ణ, పేకేటి.

దీపక్ హైద్రాబాద్ మినర్వా సికింద్రాబాద్ లక్ష్మి వరంగల్

ఆటలు: 2-45, 6-15, 9-30. ఆటలు: 6-15, 9-30.

(Nima) —పూర్ణా విడుదల.

ఇంపైన 4 వ సంయుక్త వారము!

ఉదాత్తమైన సంభాషణలతోను, సంఘటనలతోను, మీలో కరుణామయ భావాలను, సున్నితమైన మనస్తత్వాన్ని పెంపొందించే చిత్రం.

భరణీవారి

బాటసారి

నిర్మాత, దర్శకుడు: పి. రామకృష్ణ

తా: భానుమతి, నాగేశ్వరరావు, జానకి.

కమల్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ శ్రీనివాస్ వరంగల్

నేడు 2 ఆటలు: 6-00 మరియు 9-30.

—నవయుగ.

14-7-61 శుక్రవారం విడుదల

సి. ఎ. ఫిలిమ్సు:

అంగుళీమాల
(టెక్నికలర్)

తా: భారత్‌భూషణ్, నిమ్మి, అనితగుహ, అచలసహదేవ్, ఉల్హాస్, మన్‌మోహన్‌కృష్ణ, హెలెన్.

దర్శకత్వం: విజయ్ భట్. సంగీతం: అనిల్ బిశ్వాస్.

ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.

—జ్యోతిపిక్చర్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

మెర్చంట్ సత్యనారాయణ
ఉస్మానియా గంజు కమిషన్ ఏజంటు
ఫోన్ నెం. 4412
హైదరాబాద్, జులై 10
(ఫుటంటల్ ధరలు)

నెం 100 కిలో గ్రాములు	
[illegible] బియ్యం	57 00 61-00
గుజ్జలు ,,	62-00 68-00
నెం 19 నెంబర్లు	57-00 62-00
దొడ్డి బియ్యం	55-00 57-00
గర్కులు	54-00 55-00
నానకరాంలు	61-00 68-00
బంగారుతీగెలు	34 50 66-50
గొట్టెబియ్యం	51-00 58 00
24 నెంబర్లు	64-00 66-50
ఎస్. కె. బియ్యం	64-00 66-00
కొత్తసాంబర్లు	67-00 75-00
పాతసాంబర్లు	69-00 77-00
కుసుమబియ్యం	60-00 62-00
పచ్చకొన్నలు	82-00 84-00
పచకొన్నలు	86-00 87-50
త్యాకొన్నలు	88-00 41-00
పసుపు	120-00 125-0
కందులు పెద్దవి	42-00 44-00
కందులు చిన్నవి	87-00 89-00
మినుములు	55-00 59-00
సెనగలు	44.00 46-00
పెసలు	55-00 61-00
పులవలు	86-00 87-00
తెల్లం	24-00 43-00
మిరపకాయలు	90-00 180-00
చింతపండు	60-00 95-00
పుల్లిగడ్డ	17-00 21-00
యెల్లిగడ్డ	45-00 70-00
తెల్ల నువ్వులు	180-00 150-00
ఆముదాలు	70-00 72-00
ధనియాలు	82 00 92-00
కుసుమలు	53-00 56-00
యిలాతిపల్కు పెద్దది	118-00 123-00
యిలాతికాయ నం 1కి	82-00 91-50
బన్సి గోధుమలు	56.00 62-00
శర్బతి గోధుమలు	47-00 55-00
పత్తిగింజలు	82-00 87-00
కందిపప్పు	57-00 59-00
కందిపప్పు చిన్నది	52-00 54-00
సెనగపప్పు	49-00 54-00
మినుపపప్పు	74-00 73-00
పెసరపప్పు	72-00 77-00
పల్కుమాసె 10 కిలో	22-60 22-68
కల్నిపిండి	23-00 23-25
అనుములు	86-00 43-00

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు ప పవత్తును తెప్పించుకోవచ్చును

సచివాలయ భవన నిర్మాణ సమస్య

నగర కాంగ్రెస్ తీర్మానానికి జాంబాగ్ మండల కాంగ్రెస్ సమర్థన

హైదరాబాద్, జులై 10

సచివాలయ భవనాలను వేగంపేటలో నిర్మించాలని రాష్ట్రప్రభుత్వము తీసుకొన్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ హైదరాబాదు నగరకాంగ్రెసు సంఘం చేసిన తీర్మానాన్ని బలపరుస్తూ జాంబాగ్ మండల కాంగ్రెసు సంఘం ఒక తీర్మానము చేసింది.

ఈ తీర్మానములో ప్రస్తుతం సచివాలయ భవనాల ప్రక్కన ఉన్న ఖాళీస్థలంలో భవనాలను నిర్మించవలసిందని సూచిస్తూ యీజాగా అందరికి అందుబాటులో వుంటుందని, భవనాలకై ఆయ్యేఅనవసరపు ఖర్చు తప్పిపోతుందని పేర్కొనబడినది.

భీమనపల్లి గ్రామములో గ్రంథాలయ స్థాపన

దేవరకొండ, 10

ఈనెల 1 వ తేదీన యువజన సంఘ ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడిన గ్రంథాలయమునకు శ్రీ జి ఎస్. రెడ్డి (జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ప్రారంభోత్సవము జరిపిరి. ఆయన ప్రాథమిక పాఠశాలకు శంకుస్థాపన కూడా చేసిరి, బహిరంగ సభలో గ్రామపంచాయతి సర్పంచు శ్రీ హన్మంత్ రెడ్డి సన్మాన పత్రము సమర్పించి గ్రామ అభివృద్ధికి సర్వవిధముల సహాయపడుటకు అభ్యర్థించిరి. పంచాయతి సమితి ప్రెసిడెంటు శ్రీ రంగారెడ్డి ఉపన్యాసమిస్తూ గ్రామాభివృద్ధికి గ్రామ యువకులు ఇట్టికార్యక్రమములో ముందంజ వేయుటకు విన్నవించిరి. శ్రీ కొండల్ రావు. శ్రీ లక్ష్మీనర్సింహారెడ్డి ప్రసంగించిరి. శ్రీ ప్రతాపరెడ్డి (యువజన సంఘ అధ్యక్షులు) వందన సమర్పణముతో సమావేశము ముగిసెను.

ఘనపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యమున ఏర్పాటుచేసిన ప్రాథమిక పాఠశాలకుకూడా శ్రీ జి.ఎస్. రెడ్డి శంకుస్థాపన జరిపిరి.

వెండి బంగారు ధరలు

సముచ్చాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు
ఫోన్ నెం. 4890.
హైదరాబాదు, జులై 10

బంగారము	140-75
ఆశోక్ చీపులు	141-00
సవరన్	94-00
వెండి 100 తు.	233-00
చిల్లర	2-37

పిల్లలకు ఉత్తమచిత్రాలనే చూపాలి

"జల్‌దీప్" చిత్ర ప్రారంభోత్సవంలో విద్యామంత్రి హితవు

హైద్రాబాద్, జులై 10

పిల్లల ఫిల్మ్ కమిటీ ఆధ్వర్యమున లిబర్టీటాకీస్‌లో యేర్పాటు చేయబడిన తెలుగు జల్‌దీప్ చిత్రానికి నేటి ఉదయం విద్యామంత్రి పిల్లల ఫిల్మ్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు ప్రారంభోత్సవం జరిపారు. చిత్రమును వందలకొలది పిల్లలు తిలకించారు.

ఫిల్మ్‌ప్రదర్శన కార్యక్రమ మారంభించుటలో కొంత జాప్యం జరిగినా ఘనంగా ప్రారంభించబడిందని, ముందుముందు పిల్లలకు లాభదాయకంగా కమిటీ కార్యక్రమాలు అధికం చేయబడతాయని మంత్రి చెప్పారు.

పిల్లల ఫిల్మ్ కేంద్రకమిటీ ఢిల్లీలో ఏర్పాటైందని, వివిధరాష్ట్రాలలో రాష్ట్రకమిటీలుకూడ యేర్పాటు చేయబడుచున్నవని, ఆంధ్రప్రదేశ్ కమిటీ కూడ కేంద్రకమిటీలో సభ్యత్వం కలిగియుందని ఆయన తెలిపారు.

పిల్లల నడవడిని బాగు చేయుటలో చలనచిత్రాలు మిక్కిలి ప్రభావంకలిగియున్నవి కనుక తలిదండ్రులు పిల్లలకు మంచిచిత్రాలనే చూయించాలని మంత్రి కోరారు.

పిల్లల ఫిల్మ్ రాష్ట్ర కమిటీ యికనుండి జంట నగరాలలో నేగాక గ్రామప్రాంతాలలో కూడ ఎన్నుకోబడినట్టి ఉత్తమ చిత్రాలను ప్రదర్శించుటకు ఏర్పాట్లు చేస్తుంది. హైద్రాబాద్‌లో పెక్కుభాషలు ఉర్దూ మాట్లాడుభాషలు కనుక ఉర్దూచిత్రాలనుకూడ ప్రదర్శించుటకు యత్నం జరుగుతుంది. అదేరీతి హిందీ, మరాఠీ, తమిళము, తదితర భాషలలోకూడ అవసరాన్ని బట్టి చిత్రాలు ప్రదర్శింప బడతాయని మంత్రి వెల్లడించారు.

ఫిల్మ్ కమిటీ కార్యదర్శి, సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ నరేంద్ర లూథర్ అంతకు ముందు మంత్రికి స్వాగతం చెబుతూ నిధానికి కమిటి కార్యక్రమం గతసంవత్సరమే ప్రారంభంకావాల్సియుండిందని, కాని ఫిల్ములు లభించనందున యింతవరకు ఆగాల్సివచ్చిందని. చలన చిత్రోత్సవంలో రాష్ట్రపతి పథకాన్ని పొందిన హిందీ జల్‌దీప్ తెలుగు ప్రతి ప్రస్తుతం ప్రదర్శింపబడుచున్నదని దుర్నడతల పాత్రేయు చిత్రాల నుండి పిల్లలను కాపాడాలని చెప్పారు.

జల్‌దీప్ చిత్రాన్ని చూసిన తలిదండ్రులు పిల్లలకెట్టి చిత్రాలు ఉత్తమమైనవో గ్రహించగలరని, ఫిల్మ్‌కమిటీ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభించబడుచున్నందున యిక ముందు నగరాలలోనేకాక గ్రామప్రాంతాల్లో కూడ పిల్లల చిత్రాలు ప్రదర్శింప బడతాయని ఆయన తెలిపారు.

రాజేంద్రనగర్‌లో వనమహోత్సవం

గవర్నర్ అశోక మొక్కను నాటిన వైనం: హయాత్‌నగర్ బ్లాకులో కూడ వన మహోత్సవాలు

హైదరాబాదు, జులై 10

రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన ఇన్‌స్టిట్యూట్‌లో ఒక అశోక మొక్కనునాటి గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ వన మహోత్సవానికి ప్రారంభోత్సవము జరిపారు.

వ్యవసాయశాఖ డైరెక్టర్ శ్రీ డి. విశ్వనాథ్‌రెడ్డి. వ్యవసాయ, ప్రణాళికా శాఖల యితర వుద్యోగులు, పెక్కుమంది అనధికారులు యీ వుత్సవములో పాల్గొన్నారు.

హయాత్‌నగర్ బ్లాకు మల్కాజిగిరిలో కొబ్బరి మొక్కలను నాటి యీ వుత్సవాన్ని ప్రారంభించిన శ్రీ డి. విశ్వనాథ్‌రెడ్డి మొక్కల ప్రాముఖ్యతనుగూర్చి వివరించారు. వుత్సవానికి జిల్లాపరిషత్తు అధ్యక్షులు డా॥ లక్ష్మీనరసయ్య అధ్యక్షత వహించారు.

న్యూఢిల్లీలోని వాతావరణ శాస్త్ర వ్యవహారాలశాఖ వర్క్‌షాపులోని 2 దృశ్యాలు

మూడు పారిశ్రామిక సంస్థలకు ఋణాలు

యు. ఎస్. ప్రభుత్వంచే రు. 47న్నర లక్షల మంజూరీ

న్యూఢిల్లీ, జులై 10

షాక్ అబ్సార్బర్లు, ఏయిర్ కండిషనింగ్ సామగ్రి, కార్లు, సైకిళ్ళ టైర్లు, ట్యూబులుఉత్పత్తిచేసే రంగాలలో మూడు జాయింటు ఇండో-అమెరికన్ ప్రయివేటు కంపెనీలకు మొత్తం 47,50,000 రూపాయలకు సమానమైన అప్పులను మంజూరు చేస్తూ అమెరికా ప్రభుత్వం ఒక ప్రటిటన చేసింది.

ఈ అప్పులుకూలె ఎమెండుమెంట్ ఫండునుంచి ఇస్తారు. అమెరికా పల్లికులా 480 క్రింద ఇండియాకు సరఫరాచేసిన వ్యవసాయ సరుకుల క్రయధనం నుంచి వచ్చిన రూపాయలలో కొంతభాగం కూలె ఎమెండుమెంటు నిధికి జమ కడతారు. అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకు ఈ నిధిని నిర్వహిస్తున్నది. అమెరికా పి. ఎల్. 480 క్రింద సరుకులను పొందుతున్న ఇండియా, తదితర దేశాలకు అమెరికన్ పెట్టుబడిసాకర్యాలు సమకూర్చుటము ఈ నిధి ప్రధాన లక్ష్యం.

ఈ రోజు ప్రకటించిన అప్పులలో పెద్దది కారియర్ ఎయిర్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థకుపోతుంది. అమెరికా సంస్థ కారియర్ కార్పొరేషన్, భారతీయ సంస్థలు వోల్టాస్, జె స్టోన్ అండ్ కంపెనీ (ఇండియా) ప్రయివేటు లిమిటెడు కలిసి ఈ సంస్థను స్థాపించినవి. ఈ కొత్త కంపెనీ రిఫ్రిజరేషన్, ఎయిర్ కండిషనింగ్ సామగ్రి తయారికి బొంబాయి దగ్గర ఒక కర్మాగారము స్థాపిస్తున్నవి, ఈ కంపెనికి 37,50,000 రూపాయలు అప్పు మంజూరయింది.

కార్లు, ట్రక్కులు, సైకిళ్ళు టైర్లు, ట్యూబులు ఉత్పత్తి చేసే యంత్రి నిర్మాణం నిమిత్తం మద్రాసు రబ్బరు ఫ్యాక్టరికి 5 లక్షల రూపాయల అప్పు మంజూరయింది. ఈ కొత్త కంపెనికి అమెరికా మాన్స్ ఫీల్డు రబ్బరు కంపెనీ (ఫైయో) యంత్రాలు, సాంకేతిక సహాయము చేయటము ద్వారా మద్రాసు రబ్బరు ఫ్యాక్టరి లిమిటెడుతో కలిసి పనిచేస్తున్నది.

గేబ్రియల్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ మరొక 5 లక్షల రూపాయల అప్పు మంజూరయింది. ఇండియాలోని డి. సి. ఆనంద్ అండ్ అసోసియేట్సు, క్లీవ్‌లాండు (ఫైయో) లోని గేబ్రియల్ కంపెనీ కలిసి ఈ కొత్త కంపెనీ స్థాపించినవి. సాలుకు 1,20,000 కారు షాక్ అబ్జార్వర్లు యూనిట్లను ఉత్పత్తి చేయగల ఈ కంపెనీ బొంబాయి సమీపాన ములంద్‌లో నిర్మాణ మవుతుంది.

కూలె ఎమెండుమెంటు ఫండ్ ద్వారా జాయింటు ఇండో-అమెరికన్ పారిశ్రామిక సంస్థలకు ఇంతకు ముందు 21 కోట్ల 50 లక్షల రూపాయలకు సమానమైన 18 అప్పులకు మంజూరు చేయటం జరిగింది.

గజ్వేలులో మోతీలాల్ నెహ్రూ స్మారక విద్యాకమిటీ ఏర్పాటు

హైదరాబాద్, జులై 10

మెదక్ జిల్లా గజ్వేలులో మోతీలాల్ నెహ్రూ స్మారక విద్యాకమిటీ యేర్పాటయినది. వయోజన రాత్రి పాఠశాలలను, గ్రంథాలయాలను గ్రామ ప్రాంతాలలో ప్రారంభించుట యీ కమిటీ ఉద్దేశాలుగా తెలిసింది. విద్యార్థులకు హరిజన వసతి గృహాలను స్థాపించుట, గ్రామ ప్రాంతాలలో సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలను పెంపొందించుట, బీద విద్యార్థులకు పుస్తకాలను విద్యాసౌకర్యాలను లభింపజేయుట, గ్రామీణులకు దేశంలోనిఅభివృద్ధి కార్యక్రమాలనుగూర్చి వివరించుట కూడ ఈ కమిటీ ఉద్దేశాలయినటు తెలియుచున్నది.

ప్రతి విద్యార్థికి ఒక మొక్క ప్రకారము పంపకముచేసి వాటిని నాటి పోషించే జాగ్రత్త నప్పజెప్పుటకు పుద్దేశించిన ఒక పథకాన్నిగూర్చి సమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదన్ రెడ్డి వివరించాడు.

రాజేంద్రనగర్ బ్లాకు కూకట్‌పల్లి గ్రామములో యిట్టి వుత్సవాన్నే వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ టి. వి. రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్‌లో వనమహోత్సవానికి వ్యవసాయ శాఖ కేంద్ర కార్యాలయ డిప్యూటి డైరెక్టర్ శ్రీ వి. రామారావు ప్రారంభోత్సవము జరిపారు.

భారత కార్మికనాయకుల అమెరికా పర్యటన

న్యూఢిల్లీ, జులై 10

ఏడుగురు భారత కార్మిక నాయకులు అమెరికాలో కార్మిక శాసనాలు కార్మిక సంస్థలు, మేనేజిమెంటు వగైరా విషయాల పరిశీలనకు ఆదేశములో పర్యటించుతున్నారు. ఆమెరికావి దేశాంగ, కార్మికశాఖలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన పర్యటనఇది.

భారత కార్మిక నాయకుల పేర్లివి: భారత ప్రభుత్వ కార్మికశాఖ ఉపమంత్రి లలిత్ నారాయణ్ మిశ్రా, పశ్చిమ రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి, "రైల్వేసెంటినెల్" ఎడిటర్ జె.పి.అజ్మీరా భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సభ్యుడు వి.యం.పటాంకర్, హజారీబాగ్, (బీహార్) మైకా లేబర్ యూనియన్ ప్రధానకార్యదర్శి కృష్ణ చంద్ర ప్రసాద్, రాజస్థాన్ లోని జావర్ మైన్స్ మజ్‌దూర్ సంఘకార్యదర్శి వాసుదేవ్ ప్రసాద్ చౌధరి, హింద్ మజ్‌దూర్ సభ కార్యదర్శి కుడిగ్రామ్ నరసింహ పెనాయ్ (మద్రాసు.)

కేంద్ర ఉపమంత్రి మిశ్రా 25రోజులు మాత్రమే అమెరికాలో ఉంటారు తతిమ్మా ఆరుగురు అయిదు మాసాలపాటు ఆ దేశంలో పర్యటిస్తారు. శ్రీ మిశ్రా జెనీవాలో జులై 4-6 తేదిలలో జరుగుతున్న అంతర్జాతీయ కార్మికసంస్థ (ఐ.ఎల్.ఒ) సమావేశములో పాల్గొనే నిమిత్తం సోమవారము (జులై 3) నాడు ఢిల్లీ నుంచి బయలుదేరి వాషింగ్టన్ మీదుగా జెనీవా వెళ్లారు. తతిమ్మావారు జులై 6 న బయలుదేరి వెళ్ళారు.

నౌకాదళం పతాక నౌక 'మైసూరు'

తూర్పు ఆఫ్రికాకు సౌహార్ద యాత్ర

న్యూఢిల్లీ, జులై 10

తూర్పు ఆఫ్రికాలోని మ్బ్వారాకు భారతీయ సౌకాదళం పతాక నౌక "మైసూరు" సౌహార్దయాత్ర ఈవేళ ముగుస్తుందనీ, ఇప్పుడు "మైసూరు" చార్ ఎస్. సలాంకు బయలుదేరుతుందనీ, సౌరోలీనుంచి వచ్చిన సందేశం తెలుపుతున్నది. పతాక నౌక "మైసూరు" క్రిందటి గురువారము మ్బ్వారాకు చేరుకున్న వెంటనే "మైసూరు" కు ఘనస్వాగతం ఇచ్చారు. పతాకాధికారి రియల్ అడ్మిరల్ బి. ఎస్. సోమాన్ గౌరవార్థం పోలీసు దళం వందన విన్యాసం జరిపింది. అనంతరం రియర్ అడ్మిరల్ సోమన్ రాష్ట్రకమిషనరు శ్రీ ఎస్. ఆర్. టబ్స్‌ను, జిల్లా కమిషనరు డా॥ డి. హెచ్. జె. క్విన్లాన్‌ను సందర్శించడం, ఆటుపిమ్మట వారు వచ్చి రియర్ అడ్మిరల్ సోమన్‌ను కలుసుకోవడం జరిగింది. "మైసూర్" ఇటీవల 2 నెలలపాటు వేసవి విన్యాసాల కని బయలుదేరింది.

మధోల్ ఉన్నత పాఠశాల అప్‌గ్రేడు

ఆదిలాబాదు జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ ఆమోదం

ఆదిలాబాద్, జూలై 10

ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు 4 వ స్థాయీ సంఘం జులై 1న జిల్లా కలెక్టర్ శ్రీ జి. దస్తగిర్ ఖురేషి అధ్యక్షతన సమావేశమైంది. నాయి కంపేట్, కుర్మగూడెం, ఏలూరు గ్రామాలకు రెండేసి బావులను త్రవ్వించేందుకై మంజూరి నిచ్చింది. ఈ బావులకు గ్రామప్రజలు 8వ భాగం ఖర్చు విరాళంగా యివ్వాల్సియుంటుంది. మధోల్ ఉన్నత పాఠశాలను అప్‌గ్రేడ్ చేయుటకు, భైంసా మిడిల్ కం హైస్కూల్లో ఉర్దూ 7వ తరగతిని ప్రారంభించుటకు, కుంతల మాధ్యమిక పాఠశాలలో ఏడవ తరగతిని తెరుచుటకు కూడ స్థాయీ సంఘం ఆమోదం తెలిపింది.

జిల్లా పరిషత్తుకు మార్చబడిన సాంఘిక సంక్షేమ నిధుల బ్లాక్ వారీ కేటాయింపును స్థాయీ సంఘము ఆమోదించింది. జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయములో మరో యు. డి. సి. పదవిని కల్పించుటకు కూడ ఆమోదము తెలుపబడింది.

నిర్మూర్ తాలూకా ఐనం గ్రామములో పాఠశాల భవన నిర్మాణానికి స్థాయీ సంఘము అనుమతించింది. ఈ భవన నిర్మాణ ఖర్చులో ప్రజలు 8 వ భాగము విరాళముగా యివ్వాల్సియుంటుంది.

జిల్లా ఆరోగ్య శాఖాధికారి అన్ని పంచాయత్ సమితులను పర్యటించి ఆయా సమితులసభ్యులకు మధ్యాహ్న భోజన వసతి, కుటుంబ నియంత్రణ, త్రాగునీటి బావులను గూర్చి వివరముగా తెలియజేయాలని కోరుతూ స్థాయీ సంఘము తీర్మానించింది.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు,	జూలై 10
ప్రారంభం	34-18
ముగింపు	34-27

నీటిలో నుంచి ఉప్పును విరిచే కొత్త పద్ధతి

ఇద్దరు శాస్త్రజ్ఞుల ఉపజ్ఞ

లాస్‌ఏంజలిస్ (కాలిఫోర్నియు) జులై 10

సముద్ర జలం, ఇతర ఉప్పు నీరు నుంచి త్రాగేటందుకు తగిన మంచి నీరును తయారుచేసే నూతన విధానాన్ని లాస్ ఏంజలిస్ లోని కాలిఫోర్నియా యూనివర్సిటీ పరిశోధన ఇంజనీర్లు సిడ్నీ లోయెబ్, శ్రీనివాస శారిరాజన్ కనిపెట్టారు. అనేక సన్నని కంతలుగల పెద్దపొరను ప్రత్యేకంగా తయారుచేసి ఉప్పునీటి నుంచి ఉప్పును విడదీసి మంచినీరుగా మార్చగలిగారు.

ఆ పొరను ఇలా తయారుచేశారు. సెల్యులోస్ ఏస్‌టేట్‌ను మెగ్నీషియమ్ పెర్‌కోర్లేట్ ద్రావకం, ఎస్‌టోన్‌లో కలిపి బంకలాగ తయారయిన ఆ మిశ్రమాన్ని చల్లగా ఉన్నప్పుడు ఒక గాజు పలకమీద అచ్చులా వేశారు. ఆ ప్లేటును చన్నీటిలో ముంచారు. పిమ్మట, దానిలో నుంచి అంగుళంలో 4000 వంతు మందంగల సన్ననిపొరను తీసి, వేడినీటిలో ముంచి కొద్దిగా కుదించారు.

పిమ్మట కంతలుగల ఉక్కు పళ్లానికి రెండు ప్రక్కలా అంటించారు. ఆపొర ఇంతవరకు ఆచరణలోఉన్న పొరలన్నింటికంటే 100 రెట్లు ఎక్కువ వేగంతో నీటిని పడగట్టగలదు, ఆ పొరలు అంటించబడిన కంతల ఉక్కు పళ్ళాలనుఅధికసంఖ్యలో ఒకచట్రంలో బిగించి చదరపు అంగుళానికి 1000 పౌన్లు ఒత్తిడితో ఉప్పునీటిని దాని ద్వారా పంపిస్తారు. ఉప్పు తీసివేయబడిన నీరు ఆ చట్రంక్రిందుగా ప్రవహిస్తుంది. నూటికి 525 సాంద్రతగల ఉప్పునీరు అంటే సముద్రపునీరుకంటె ఎక్కువ ఉప్పుగా ఉండే నీరు నుంచి ఒకేవడపోతలో ఒక చదరపు అడుగు వైశాల్యం గల పొరకు రోజుకు ఎనిమిది గాలన్ల చొప్పున ఆ ఇంజనీర్లు ప్రస్తుతం మంచి నీరు తయారుచేస్తున్నారు. ఇంకా ఆ యంత్రాన్ని అభివృద్ధి చేయవచ్చునని ఆ ఇంజనీర్లు భావిస్తున్నారు. అయితే ఇప్పుడు తయారయిన "ఫిల్ము"తో ఉప్పునీటిని వడపోయటం వలన కూడా అన్ని విధాల కలిసి వస్తుందని అన్నారు. ఆ సాధనం తయారు చేసుకొనటం, దానిని నిర్వహించటం, నిర్విరామంగా సిబ్బంది అక్కేట్టేమంది లేకుండా నడిపించటం, ఉప్పును విడదీసే తదితర యంత్రాల కంటే దీనిక్రింద విద్యుచ్ఛక్తి తక్కువ కావటంచేత ఈ పద్ధతితో ఎంతో చౌకగానూ, త్వరగానూ మంచినీరు తయారుచేయవీలవుతుందని విశ్వసిస్తున్నారు.

భారతీయ నౌకాదళం ఫిగేట్లు

సింగపూర్‌కు సౌహార్దయాత్ర

న్యూఢిల్లీ, జులై 10

సింగపూర్ మలయాలకు 9 రోజుల సౌహార్ద యాత్రను జయప్రదముగా ముగించుకొని భారతీయ నౌకాదళం తాలూకు 15 వ ఫ్రిగేటు దళం రేపు సింగపూర్ నుంచి బయలుదేరుతుందని ఇక్కడకు అందిన వర్తమానమువల్ల తెలుస్తున్నది.

15 వ ఫ్రిగేటు దళంలో క్యాప్టెన్ కె.ఎల్. కులకర్ణి నాయకత్వం వహిస్తున్న "త్రిశూల్" శాల్వార్ ఉన్నాయి.

సింగపూర్‌లో ఈ నౌకలకు వాటి ఆఫీసర్లకు నావికులకు ఘనమైనస్వాగతము ఇవ్వబడింది. ఈ సందర్భములో ప్రజల ఉత్సాహము మిన్నుముట్టింది. సింగపూర్ దేశీయాంగ మంత్రి ఓంగ్ పాన్ బూన్, శాశ్వతాలిక బ్రిటిష్ హైకమిషనరు జనరల్ హెచ్. స్మిత్, భారతీయ లెఫ్టినెంట్ కమిషనరు, రాయల్ నౌకాదళం తాలూకు సీనియరు ఆఫీసర్లకు "త్రిశూల్" సందర్శించారు.

భారతీయదూత్యకార్యాలయంలో భారతీయ నౌకాధికారులకు, సిబ్బందికి విడ్కోలు విందు జరిగింది. సింగపూర్ నుంచి బయలు దేరిన తర్వాత "త్రిశూల్", "శాల్వార్" మళ్ళీ వేసవి విన్యాసాలు కొనసాగిస్తాయి.

సమీకృత రవాణా విధానం

కేంద్ర ప్రభుత్వం రూపొందించగలదని రాజబహద్దుర్ ప్రకటన

శ్రీనగర్, జులై 10

నియోగి కమిటీ తుది రిపోర్టు అందినమీదట ఇతరదేశాలలో అనుసరిస్తున్న పద్ధతులనుబట్టి మన దేశంలో సమీకృత రవాణా విధానం రూపొందించబడగలదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్‌ల మంత్రి రాజ్‌బహద్దుర్ తెలిపారు. ఇక్కడ వీరు రాష్ట్ర రవాణా సంస్థల తొమ్మిదవ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

హిమాచల్ ప్రదేశ్‌కు క్రొత్త ప్రతిపత్తి

లాల్ బహద్దుర్ శాస్త్రి వెల్లడి

శ్రీనగర్, జులై 10

జనరల్ ఎన్నికల తర్వాత కేంద్ర పరిపాలిత ప్రాంతమగు హిమాచల్ ప్రదేశ్‌కు క్రొత్త పరిపాలనా వ్యవస్థ ఏర్పరచబడగలదని ఉత్తర ప్రాంతీయ మండలి సమావేశంలో కేంద్ర హోం మంత్రి లాల్‌బహద్దుర్ శాస్త్రి తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు పరిపాలనలో పూర్తి భాగస్వామ్యం ఉండగలదని గడచిన సంవత్సరాలలో ఈ ప్రాంతం బాగానే అభివృద్ధిచెందినదని తెలిపారు.

సింగరేణి బొగ్గుఉత్పత్తి

హైదరాబాద్, జులై 10

1961 జూన్‌లో సింగరేణికాలరీస్ గనుల్లో 210924టన్నుల బొగ్గుఉత్పత్తి అయినది. గతసంవత్సరం ఇదే నెలలో అయిన బొగ్గు ఉత్పత్తి 190660 టన్నులు. ఈసంవత్సరం జూన్ ఆఖరు వరకు అయిన మొత్తము ఉత్పత్తి 1277746 టన్నులు.

హీరాకుడ్‌కు ప్రమాదంలేదు

కటక్, జులై 10

హీరాకుడ్ డామ్‌కు మహానది వరదలవల్ల ఏర్పడిన ప్రమాదం తప్పిపోయిందని ఒరిస్సా ముఖ్యమంత్రిప్రకటించాడు.

"భక్తశబరి" శబ్దచిత్రం

హైదరాబాద్, జులై 10

ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం నుంచి ఈవెల 11వ తేదీ రాత్రి 9-30 గంటలకు "భక్తశబరి" సంక్షిప్త శబ్దచిత్రం ప్రసారమవుతుంది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్, విజయవాడ కేంద్రాలనుంచి వినవచ్చును.

1961 జులై 12వ తేదీ రాత్రి 9-30 గంటలకు ఢిల్లీ కేంద్రం నుంచి ప్రసారమయ్యే "పాలక వ్యవస్థ" అన్న విషయము శ్రీ కె యం. పణిక్కర్ రేడియో ప్రసంగాన్ని హైద్రాబాద్ ఎ. బి కేంద్రాలు రిలేచేస్తాయి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
కార్యదర్శి కార్యాలయం
తేదీ 10 జులై 1961

ఈ దిగువ తీర్మానాన్ని పరిశీలించుటకుగాను వాయిదా వేయబడిన మున్సిపల్ కార్పొరేషన్ అత్యవసర సమావేశం దారుష్షఫాలోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో 1961 జులై 11 వ తేదీ పగలు మూడు గంటలకు జరుగుతుంది.

1. సెక్రెటేరియట్ బిల్డింగు నిర్మాణ నిర్ణయాన్ని పునః పరిశీలించుకొని నగర మధ్యభాగంలో మరోస్థలమందు నిర్మించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరే శ్రీ బనారసీలాల్ గుప్త తీర్మానం.

కార్యదర్శి
మున్సిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్.

ప్రకటన

పరిశ్రమలు, వాణిజ్యశాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
టెండరు ఎంక్వయిరీ నెంబరు 22275/ఎస్ 5/61

హైద్రాబాద్ (సనత్‌నగర్) లో ఉన్న కొయ్యవస్తువుల వర్క్‌షాపులో కలపకోతమూలముగా వచ్చిన పొట్టు మొదలైన చెత్తను కొనడానికి 31-7-1961 వ తేదీ సాయంత్రం 4 గంటలవరకు సీలువేసిన టెండర్లు కోరబడుతున్నాయి. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు సనత్‌నగర్ లోని వర్క్‌షాపు అసిస్టెంట్ మేనేజరునుంచి ఆయన పేర రు. 2-04 న.పైసలు మనియార్డరుద్వారా పంపి తెలుసుకోవచ్చు. టెండర్లు 1-8-1961 ఉదయం 11 గంటలకు తెరువబడుతవి.

డైరెక్టర్,
పరిశ్రమలు, వాణిజ్యశాఖ.

ఈ జాబితాను గమనించండి!

నెం.	అస్తి	ప్రాంతము	స్థల వైశాల్యం	నిర్మాణపు వైశాల్యం	నిర్మించిన విధము	కాలము	విలువ	కిరాయ నెలసరి
1.	బంగ్లా	ఆసఫ్‌నగర్	4405 చ. గ.	8988 చ. అడుగులు	ఆర్. సి. సి ఎమ్. టి.&జడ్. ఎస్.	8	1,29,500	రు. 500/-
2.	,,	శాంతిగూడ	1850 చ. గ.	5606 చ. అ.	ఎమ్. టి. & జె. ఎ.	25	60,0.0	రు. 300/-
3.	,,	ఖైరతాబాద్	2000 చ. గ.	3667 చ. అ.	ఎమ్. టి. & జె. ఎ.	30	45,000	రు. 250/-
4.	,,	హిమాయత్‌నగర్	1000 చ. గ.	4000 చ. అ.	ఆర్. సి. సి.	15	85,000	రు. 550/-
5.	మల్గీలు&ప్లాట్లు	ముషీరాబాద్	250 చ. గ.	1941 చ. అ.	ఆర్. సి. సి.	1	55,000	రు. 490/-
6.	బాగుచేయబడిన ఇల్లు	సిద్దంబర్ బజార్	650 చ. గ.	3500 చ. అ.	హెచ్. టి. జె. ఎ. సి. టి.	30	40,000	రు. 400/-
7.	మల్గీలు	సిద్దంబర్ బజార్	200 చ. గ.	1500 చ. అ.	ఎమ్. టి. & ఎమ్. ఎ. టి.	25	40,000	రు. 25/-
	చిన్నఇల్లు	గన్‌ఫౌండ్రి	90 చ. గ.	450 చ. అ.	సి. టి. & జడ్. ఎస్.	30	3,500	రు. 40/-

ఆర్. సి. సి. (సిమెంట్ కాంక్రిట్) ఎమ్ టి. (మద్రాస్ టిర్రాస్) సి. టి. (దేశీయ కవేలీలు) ఎమ్ ఎ. టి. (మెంగుళూరు కవేలీలు) జడ్. ఎస్. (జింక్ షీట్లు) మీ ఎంపికకు ఇది మా మరో జాబితాను అందజేస్తున్నాము. తనిఖీకిముందు మీ